సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 23 జూన్ 2024 పేజీలు 9

ఘనంగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్

# 24వ వ్యవస్థాపక దినోత్సవం

- ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఆసుపత్రి విస్తరణకు అవసరమైన అన్ని రకములైన సహాయ సహకారములు అందిస్తా



సోమాజిగూడ/మేజర్ న్యూస్: బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్స్టిట్యూట్ యొక్క 24వ వ్యవస్థాపక దినోత్సవాన్ని నేడు ఘనంగా నిర్వహించుకొన్నారు. హాస్పిటల్ ఆవరణలోని ఆడిటోరియంలో జరిగిన వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవ్వగా నందమూరి బాలకృష్ణ, ఛైర్మన్, మరియు హిందుపురం శాసనసభ్యులు అధ్యక్షత వహించారు.సాంప్రదాయ రీతిలో కార్యక్రమానికి హాజరైన ఆహూతుల ద్వారా జ్యోతి ప్రజ్వళనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ముందుగా సి. ఈ .వో డా. కె కృష్ణయ్య సభకు హాజరైన వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డా. కె కృష్ణయ్య మాట్లాడుతూ బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్స్టిట్యూట్ యొక్క ఆవిర్భావం తదుపరి పయనాన్ని వివరించారు. హాస్పిటల్ ద్వారా నేటి వరకూ అందించిన చికిత్స వివరాలు, నిర్వహించిన క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపునకు చెందిన సమాచారం గురించి వివరించారు.అనంతరం హాస్పిటల్‌కు చెందిన ల్యాండ్ లీజు పొడిగింపు అందించిన ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. మిగతా 3లో

# ఉస్మానియా ఆసుపత్రిని సందర్శించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా

- ఆసుపత్రిలో నూతనంగా రూ.16.68కోట్ల వ్యయంతో ఆధునీకరించిన వాటికి ప్రారంభోత్సవం
- ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణ శంకుస్థాపనకు సి.ఎం. ఏ.రేవంత్‌రెడ్డితో ప్రత్యేకంగా చర్చిస్తాం-రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః దక్షిణ భారతదేశంలోనే ఉస్మానియా ప్రభుత్వ ఆసుపత్రికి ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, ఈ ఆసుపత్రికి మెరుగైన వైద్య చికిత్సను అందించవల్సిన అవసరం ఎంతో ఉందని,అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి గారితో ప్రత్యేకంగా చర్చించి, ఉస్మానియా ఆసుపత్రిలో అధునీక హంగులతో అత్యాధునీక వైద్య ప్రమాణాలతో నూతన భవన నిర్మాణాన్ని నిర్మించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తమవంతు పూర్తి కృషి చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. శుక్రవారం ఉదయం ఆయన ఉస్మానియా ఆసుపత్రిని సందర్శించి, అక్కడ కొత్తగా ఆధునీకరించి నిర్మించిన డైట్ కిచెన్,ఎం.ఆర్.ఐ. స్కాన్‌యంత్రాన్ని, మిగతా 3లో

# మేడ్చల్ జ్యువెలరీ షాప్ దోపిడీ కేసును 24 గంటల్లో ఛేదించిన పోలీసులు

- నిందితులను పట్టుకోవడానికి 16 బృందాలను ఏర్పాటు చేశాం
- మీడియాకు వివరాలు వెల్లడించిన సీపీ అవినాష్ మహంతి





మాదాపూర్,మేజర్ న్యూస్ : మేడ్చల్‌లో జ్యువెలరీ షాప్ దోపిడీ కేసును మేడ్చల్ పోలీసులు 24 గంటల్లో ఛేదించి నిందితులను పట్టుకున్నారు. జగదాంబ జ్యువెలరీ షాప్‌లో మాస్క్, బురా? ధరించి యజమానిని కత్తితో పొడిచి డబ్బు ఎత్తుకెళ్లారు దుండగులు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను పట్టుకున్నారు పోలీసులు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ అవినాష్ మహతి మీడియాకు వివరాలు వెల్లడించారు. మేడ్చల్ లో జ్యువెలరీ షాప్ దోపిడీ కేసును ఛేదించామని తెలిపారు. 24 గంటల్లో నిందితులను అరెస్ట్ చేశామని, జ్యువెలరీ షాప్ లో దొంగతనం చేయడానికి విఫల యత్నం చేశారని ఆయన పేర్కొన్నారు. ఇద్దరిని అరెస్ట్ చేసాము మరొకరు పరార్ అయ్యారని తెలిపారు. అనంతరం మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి మాట్లాడుతూ.. మిగతా 3లో

## ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డిని కలిసిన గీతా పారిశ్రామికులు



కాప్రా, మేజర్ న్యూస్ : చర్లపల్లి డివిజన్ కి చెందిన గీతా పారిశ్రామికులు శనివారం క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డిని మర్యాదపూర్వకముగా కలిసి సమస్యలను వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గీతా పారిశ్రామికుల సమస్యలు -సర్వే నెంబర్ 278లో గతం లో 5 ఎకరాల భూమిని వారికి కేటాయించారు అందులో ఈత చెట్లు పెంచుకున్నామని , ఇప్పుడు ఈ భూమి మధ్యలో వాకింగ్ ట్రాక్ సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మించారని ,వాటివలన అ చెట్లు మొత్తం పాడైపోయాయని ,ఎమ్మెల్యే కి తెలిపారు గీతా పారిశ్రామికులకు దానికీ బదులుగా వేరేచోట 5 ఎకరాల భూమిని కేటాయించాలని గీతా పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు కొరారు.ఇట్టి విషయం పై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్ ,అధ్యక్షులు -కాసుల అనంద్ గౌడ్ , రామచంద్ర గౌడ్ ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులు -రాగిరు నరసింహ గౌడ్ ,అనంద్ రాజ్ గౌడ్ ,అంజయ్య గౌడ్ ,నాథం గౌడ్ ,రాములు గౌడ్ ,ఆశోక్ గౌడ్ ,శశికాంత్ గౌడ్ , శ్రవణ్ కుమార్ గౌడ్, చెన్నయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జాయింట్ సర్వే నిర్వహించి భూమి సరిహద్దు సమస్యలను త్వరగా పరిష్కరించాలి : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః రక్షణ,రెవెన్యూ శాఖల భూముల సరిహద్దులకు సంబంధించిన సమస్యలను ఉమ్మడి సర్వే నిర్వహించి, త్వరగా పరిష్కరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం బొల్లారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో నిర్వహించిన సమావేశ మందిరంలో బ్రిగేడియర్ సోమ శంకర్ ఎస్.ఎం.తోకల్సి రక్షణ,రెవెన్యూ శాఖ అధికారులతో భూమి సరిహద్దు సమస్యలపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన 6 అంశాలపై విపులంగా చర్చించి,తగిన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఒకటి సంయుక్త సర్వేలు,సరిహద్దు నిర్ణయాలు,రెండు రక్షణ భూ ఆక్రమణలు, మూడు అలాట్మెంట్ (సైనిక్ స్కూల్ భూమి వివరాల గురించి),నాలుగు రెగ్యూలేషన్(రక్షణ శాఖ భూ ఆక్రమణల క్రమబద్దీరణ),ఐదు ఓటు వివాదాలు(రక్షణ శాఖ సంబంధ భూములు),ఆరు కేటాయింపు కేసులు (కంచన్బాగ్)సమస్యలపై విపులంగా చర్చించి,తగిన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. రక్షణ,రెవెన్యూ భూ వివాదాలు, సరిహద్దు సమస్యలను డిఫెన్స్,రెవెన్యూ సర్వే శాఖలు ఒక తేది నిర్ణయించి,ఉమ్మడి సర్వే నిర్వహించి,సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో బ్రిగేడియర్ సోమ శంకర్ ఎస్.ఎం.,జిల్లా అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్,జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి,హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో మహిపాల్,సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో దశరథ్ సింగ్,రక్షణ,రెవెన్యూ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐ.వి.ఎఫ్ తెలంగాణ పర్యావరణ పరిరక్షణ సమితి చైర్మన్గా భావన శ్రీనివాస్

### నియమక పత్రం అందజేసిన గంజి రాజమౌళిగుప్తా, ఉప్పల శ్రీనివాస్గుప్తా





వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఅంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలతో మపాటు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహించి నానాటికి పెరిగిపోతున్న కాలుష్యాన్ని నియంత్రించాలనే తలంపుతో ఐ.వి.ఎఫ్ తెలంగాణ రాష్ట్ర విభాగం దానికి తగిన వ్యక్తిగా వనస్థలిపురంనకు చెందిన భాస్కరుని వెంకట శ్రీనివాసరావు (భావన శ్రీనివాస్ ) ను గుర్తించి తెలంగాణ రాష్ట్ర విభాగం పర్యావరణ పరిరక్షణ సమితి చైర్మన్గా నియమించారు. శుక్రవారం జరిగిన యోగా దినోత్సవ వేడుకలలో భాగంగా ఐ.వి.ఎఫ్ జాతీయ అధ్యక్షులు గంజి రాజమౌళి గుప్త, తెలంగాణ విభాగం అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్గుప్తాలు కలిసి భావన శ్రీనివాస్కు నియామక పత్రాన్ని అందజేశారు. ప్రముఖ సినీ నటులు పసునూరి శ్రీనివాస్ సమక్షంలో జరిగిన ఈ నియామక కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ఐవిఎఫ్ అధ్యక్షులు చింతల రజినీకాంత్ సంఘీభావం తెలుపుతు తన వంతు తోడ్పాటు అందిస్తానని అభినందించారు. తెలంగాణ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ కౌన్సిల్ చైర్మన్గా తన నియామకానికి కృషి చేసిన అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు భావన శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలుపుతు పర్యావరణ పరిరక్షణ ఒక నినాదంగా మిగిలిపోకూడదని అది మనిషి జీవన విధానంలో భాగం కావాల్సిన అవసరం ఉందని గ్రహించి పర్యావరణ పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా ఎంచుకొని గత 27 సంవత్సరాలుగా వ్యక్తిగతంగాను, 16 సంవత్సరాలుగా జాగృతి అభ్యుదయ సంఘం స్వచ్చంద సంస్థ, ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్రెడ్డి నియోజకవర్గం కమిటి ఎల్ఇపిసి చైర్మన్ గా పనిచేసి అనేక పర్యావరణ కార్యక్రమాలు నిర్వహించానని భావన శ్రీనివాస్ తెలిపారు. అదే అనుభవంతో తోటి ఐవిఎఫ్ వైశ్య సామాజిక వర్గం తోడ్పాటుతో తెలంగాణ 33 రెవిన్యూ జిల్లాల్లోను జిల్లాల వారిగా సబ్ కమిటీలు నియమించి వారిచే రాష్ట్ర వ్యాప్తంగా ఆచరణాత్మక పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా భావన శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐ.వి.ఎఫ్ అధ్యక్షురాలు చందా భాగ్యలక్ష్మి, ఐవిఎఫ్ నాయకులు పబ్బా చంద్రశేఖర్, కె. నారాయణ, ఉప్పల స్వప్న, గౌరు జగతి, కె. మణిమాల, కట్టా రవికుమార్, నరేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## గోల్కొండ డివిజన్లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన సౌత్-వెస్ట్ డివిజన్ డి.సి.పి. ఉదయ్కుమార్రెడ్డి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃరౌడీషీటర్లు తమ సత్ ప్రవర్తనను పూర్తిగా మార్చుకుని,జన జీవన స్రవంతిలో కల్సిమెలిసి ఉండాలని,ఆలా కాకుండ తిరిగి తమ పాత పద్దతులనే అవలంభించి, ప్రజలను బెదిరించడం,నేరాలకు పాల్పడితే,వారిమీద ఉక్కుపాదం మోపుతామని, రౌడీషీటర్ల కుటుంబీకులుకూడ వారిని మంచి మార్గంవైపు నడిపించేందుకు తమవంతు కృషి చేయాలని సౌత్ -వెస్ట్ జోన్ డి.సి.పి. ఉదయ్కుమార్రెడ్డి అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రౌడీషీటర్లుకూడా తమ సత్ ప్రవర్తను మానుకోవాలని,పాత పద్దతులను అవలంబిస్తే,అందుకు తీవ్ర పరిణామాలను ఏదుర్కొవల్సి వస్తోందని ఆయన హెచ్చరించారు. శుక్రవారం గోల్కొండలో గోల్కొండ డివిజన్ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్ ఆధ్వర్యంలో గోల్కొండ,లంగర్హౌజ్ పోలీస్ స్టేషన్లలో రౌడీషీటర్లుగా నమోదు అయిన రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్ల కుటుంబీకులుకూడ తమ భర్తల,బిడ్డల విషయంలో ప్రజలనుంచి వస్తున్న ఫిర్యాదులను పరిగణలోకి తీసుకుని,వారిని మార్చేందుకు ముందుకు వస్తున్నందుకు వారిని అభినందిస్తున్నట్లు ఆయన చెప్పారు. గోల్కొండ డివిజన్ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్ ప్రసంగిస్తూ తాను గతంలో గోల్కొండ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న సమయంలోకూడ పలువురు రౌడీషీటర్లకు సామాజీక కోణంలో కౌన్సిలింగ్ ఇవ్వడంవల్ల,రౌడీల కార్యకలాపాలు చాలా మేరకు తగ్గాయని ఆయన గుర్తు చేశారు. రౌడీషీటర్లు ఏమాత్రం పోలీసుల కళ్లుగప్పి,తిరిగి నేరాలకు పాల్పడడం, బెదిరింపులకు,సెటిల్మెంట్లు చేస్తే,సహించేదిలేదని,రౌడీషీటర్లమీద తమ పోలీసులు గట్టి నిఘా ఉంచుతారని ఆయన చెప్పారు. ఏ రౌడీషీటర్ అయితే నీతి,నిజాయితీగా తమ నేర ప్రవర్తిని మానుకుంటారో,వారిమీద తమ పోలీసులు ఏమాత్రం దృష్టి పెట్టరని,అలా కాకుండ పాత పద్ధతిలోనే నేరాలకు పాల్పడుతామంటే,అందుకు కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గోల్కొండ,లంగర్హౌజ్ పరిసరాలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న ప్రాంతాలు కావడంవల్ల,జూలై,7వ తేదినుంచి గోల్కొండ కోటలో నెల రోజులపాటు బోనాల పండుగ జాతర ప్రారంభం అవుతుందని,ఈ నేపథ్యంలో ఏ రౌడీషీటర్గాని శాంతిభద్రలకు విఘాతం కలిగిస్తే,వారిమీద పి.డి. యాక్టును ప్రయోగించవల్సి వస్తోందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో గోల్కొండ ఇన్స్పెక్టర్ పి. సైదులు, లంగర్హౌజ్ ఇన్స్పెక్టర్ రఘు కుమార్తోపాటు రౌడీషీటర్ల కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివద్ధి పనుల్లో నాణ్యాతా ప్రమాణాలు పాటించాలి : వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్రెడ్డి

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం డివిజన్లోని పలు కాలనీలలో జరుగుతున్న అభివృద్ధి పనులను శనివారం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని, వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పనులు త్వరితగతిన పూర్యయ్యే విధంగా చూడాలని సూచించారు. కాలనీల వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఈ సందర్భంగా కార్పోరేటర్ తెలిపారు.



## మాయమాటలతో ఓయో రూంలో మైనర్పై అఘాయిత్యం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న బాలికకు మాయ మాటలు చెప్పి ఓయో రూముకు తీసుకెళ్లి అఘాయిత్యం చేసిన ప్రబుద్ధుడిపై ఫోక్సోకేస్ నమోదు చేసిన ఘటన నారాయణగూడ పోలీస్ స్టేషన్ లో జరిగింది. ఎసిపి శంకర్, స్టేషన్ ఎస్హెచ్ఓ యు. చంద్రశేఖర్ లు శనివారం వెల్లడించిన వివరాల ప్రకారం.. సైఫాబాద్ ప్రాంతంలో నివాసముండే బాలికను గత రెండు సంవత్సరాలుగా అదే ప్రాంతంలో ఉండే ఆటో డ్రైవర్ సయ్యద్ ఖలీల్ (22) వెంటపడుతున్నాడు. ఈ విషయం బాలిక తల్లిదండ్రులకు తెలియడంతో ఖలీల్ ను హెచ్చరించి వదిలేశారు. కానీ తన తీరు మార్చుకోని ఖలీల్ బాలికకు ఫేస్బుక్ ,ఇన్స్టాలలో మెసేజ్లు చేస్తూ మరింత దగ్గరయ్యాడు. ఈ క్రమంలో ప్రస్తుతం నారాయణగూడ లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఆ బాలికకు మాయ మాటలు చెప్పి ఈనెల 19న ఓయో రూమ్ కి తీసుకెళ్లాడు. కళాశాల యాజమాన్యం బాలిక కళాశాలకు రాని విషయాన్ని తల్లిదండ్రులకు తెలుపగా ,వారు అదే రోజు నారాయణగూడ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ షఫీ చేపట్టిన పరిశోధనలో వారిని నాంపల్లి రైల్వే స్టేషన్ ప్రాంతంలో పట్టుకున్నారు. ఈ ఘటనలో నిందితుడు పారిపోగా బాలికను భరోసా సెంటర్ కు తరలించారు. అనంతరం నిందితుడిని శుక్రవారం రాత్రి సైఫాబాద్ ప్రాంతంలో పట్టుకొని విచారణ జరపగా నేరం ఒప్పుకున్నాడు. దీంతో అతనిపై ఫోక్సో కేసు నమోదు చేసి శనివారం నిందితున్ని జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించారు. ఒక సెల్ ఫోన్, హీరో హోండా యాక్టివా ను నిందితుడి వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు.

## చైతన్యనగర్లో పర్యటించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని చైతన్యనగర్లో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. కాలనీలోని పలు వీదుల్లో చెత్తా చెదారాలు పేరుకుపోయాయని సమస్యను పరిష్కరించాలని సంబందిత అధికారులకు సూచించారు. కాలనీలో ఎలాంటి సమస్యలుఉన్నాతన దృష్టికి తీసుకురావాలని కార్పోరేటర్ తెలిపారు. కాలనీ వీధులతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వీధులు, ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు జలందర్రెడ్డి, మాజీ అధ్యక్షులు భూపాల్రెడ్డి, సంజీవరెడ్డి, సెక్రటరీ జగదీశ్వర్రెడ్డి, రంగారెడ్డి జిల్లా బిజెవైయం సెక్రటరీ పవన్రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉందా బజార్ సిద్ధిబుద్ధి ఆలయంలో ఘనంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు



చార్మినార్, మేజర్ న్యూస్:పాతబస్తీ దూద్బౌలి, ఉందా బజార్ శ్రీ సిద్ధిబుద్ధి సమేత లక్ష్మీ గణపతి, శ్రీ సీతారామ వీరాంజనేయస్వామి దేవస్థానముల బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమైయ్యాయి. ఆలయంలో తొలిరోజు శ్రీ గణపతి పూజ, పుణ్యావాచనం, రక్షాబంధనం, ఋత్విక్ వరణం, అంకురారోపణ పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య శర్మ, దేవాలయ ధార్మిక నలహాదారులు చల్లా మల్లికార్జున శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు నిర్వహించారు. బీజేపీ సిర్ పూర్ శాసనసభ్యులు పాల్వాయ్ హారీష్, మోండామార్కెట్ కార్పోరేటర్ దీపికా, గౌన్పూండరీ కార్పోరేటర్ సురేక తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలము వంశపారంపర్య ధర్మకర్త మహేశ్వరం శ్రీనివాసాచారి వారిని సాదరంగా ఆహ్వానించి శాలువాలతో నన్మానించారు. బ్రహోత్సవాలలో మొదటి రోజున భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయన ధర్మకర్తలు నాగేశ్వరా చారి, " వలభోజు శ్రీనివాన చారి, వెంకటాచలం ముదిరాజ్, అజయ్కుమార్, శశిరాజ్ జైస్వాల్, చందు, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా ఆసుపత్రిని సందర్శించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ




*మొదటిపేజీ తరువాయి...*

ఓ.పి.కేంద్రంలో జనరల్ మెడికల్ బ్లాక్‌లను లాంఛనంగా ప్రారం భించారు. ఈసందర్భంగా రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లా డుతూ గత పాలకులకు టీమ్స్ ఆసుపత్రుల నిర్మాణంపట్ల ఉనన శ్రద్ధ ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన పేదలపాలిట ప్రభుత్వ ఆసుపత్రిగా ఎంతో పేరుగాంచిన ఉస్మానియా ఆసుపత్రి పాత భవనం శిథిలావస్థకు చేరుతున్నప్పటికి,తమకేమిపట్టనట్లుగా వ్యవహారించిందని ఆయన ఏద్దేవా చేశారు. త్వరలో ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం శంకుస్థాపనపై సి.ఎం. ఏ. రేవంత్‌రెడ్డిగారితో ప్రత్యేకంగా చర్చించి, తగిన నిర్ణయం తీసుకుంటామని ఆయన చెప్పారు. ఉస్మానియా ఆసుపత్రిలో 1951లో నిర్మించిన జి.ఎన్.ఎం. నర్సింగ్ కాలేజీ హాస్టల్ భవనాన్ని కూల్చి కొత్తగా అధునీక వసతులతో నిర్మిస్తామని, హెల్త్ పాలసీపై కీలకమైన నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన తెలిపారు. ప్రైమరీ,సెకండరీ హెల్త్ విభాగాలను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుందని, రాబోయే తరాలుకూడ బాగా గుర్తుంచుకునేలా ప్రజా పాలన మార్క్ ఉంటుందన్నారు. ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్‌లో అన్ని రేట్స్‌ను రివైజ్ చేస్తున్నామని, హెల్త్ స్కీమ్స్‌కి సంబంధించిన అంతరాయం ఏక్కడ ఉన్నా వాటిని స్ట్రెంతెన్ చేస్తామన్నారు. పేదలకు మెరుగైన ప్రమాణాలతోకూడిన విద్యతోపాటు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి బాధ్యతను తీసుకుంటుందన్నారు. కొత్త బిల్డింగ్‌ను కట్టడం,కట్టకపోవడం అనే ప్రశ్నేలేదని,కొత్త సెక్రెటరియేట్ కట్టడం,పెద్ద పెద్ద విగ్రహాఉ పెట్టడం కాదు,పేద వారికి ప్రాణపాయస్థితిలో ప్రభుత్వ ఆసుపత్రికి విచ్చేసినప్పుడు మెరుగైన వైద్యంతోపాటు తగిన వసతి సౌకర్యాలు కల్పించినప్పుడే,ప్రభుత్వ ఆసుపత్రులమీద వారికి పూర్తి భరోసా కలుగుతుందన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించాలంటే అందుకు తగిన విజన్ ఉండాలని, ఉస్మానియా ఆసుపత్రి అంటే హైదరాబాద్ నగరానికే గొప్ప షాన్‌అని,ఉస్మానియా ఆసుపత్రిని కాపాడుకోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని, అందుకు ప్రజా పాలన గుర్తుకు రావల్సిన అవసరం ఎంతో ఉందని, కేవలం అహంకారంతో వ్యవహారించడంవల్ల వచ్చేది ఏమిలేదన్నారు. ఉస్మానియా ఆసుపత్రి ప్రాంగణంలో జి.ఎన్.ఎం. హాస్టల్ బిల్డింగ్‌ను అన్ని మౌళిక వసతులతో అధునీక భవనాన్ని త్వరలో నిర్మించేందుకు పూర్తి దృష్టిని కేంద్రీకరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో మెరుగైన వైద్య విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో కృషి చేస్తుందని ఆయన చెప్పారు. అంతకుముందు రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేకంగా ఏం.పి.లు,ఏమ్మెల్యేలు,ఏమ్మెల్సీలు,వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు,ఆసుపత్రి సూపరింటెండెంట్‌లతో ప్రత్యేకంగా ఆసుపత్రి నూతన భవన నిర్మాణం గురించి ప్రత్యేకంగా చర్చించారు. ప్రారంభంలో రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆసుపత్రిలోకి అడుగుపెట్టగానే, ఆయనకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్ ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం సుమారు రూ. 16.68లక్షల వ్యయంకాగల పనులను రాష్ట్ర మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర మంత్రి చేతులమీదుగా ఆధునీకరించి ప్రారంభించిన రూ. 13.97కోట్లతో నూతనంగా అత్యాధునీక ఎం.ఆర్.ఐ. స్కాన్ యంత్రాన్ని,రూ. 2కోట్ల16లక్షల వ్యయంతో ఆధునీక కిచెన్,రూ. 55 లక్షల వ్యయంతో జనరల్ మెడికల్ బ్లాక్‌లో ఓ.పి.కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేకంగా ఆసుపత్రి ప్రాంగణంలో రూ. 5.90కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న మార్చ్యురీ ఆధునీకరణ పనులను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉస్మానియా ఆసుపత్రిలో రోజు రోజుకు వైద్యంకోసంవచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలతోపాటు,తగిన వసతి సౌకర్యాలు కల్పించడంలో ఎంతో కృషి చేస్తున్న ఆసుపత్రి సూపరిండెంట్ డా. బి. నాగేందర్‌ను ప్రత్యేకంగా రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రశంసించి,అభినందించారు. ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవనం నిర్మాణంప్రాముఖ్యతను రాష్ట్ర మంత్రి గ్రహించి,ఓ.జి.హెచ్. ప్రాంగణంలో లేదా సమీప పరివాహక ప్రాంతాల్లో నూతన భవన నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంటుందని రాష్ట్ర మంత్రి ఈ సందర్భంగా ప్రకటించగా, ఆసుపత్రి వైద్య బృందంతోపాటు,ప్రజా ప్రతినిధులు ప్రత్యేకంగా చప్పట్లు కొట్టారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,రాజ్యసభ సభ్యులు ఎం. అనిల్‌కుమార్ యాదవ్,ఏమ్మెల్సీలు ఎం.ఎస్.ప్రభాకర్‌రావు, వాణిదేవి,రహమత్ బేగ్,గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్,స్థానిక కార్పొరేటర్ శంకర్ యాదవ్,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి క్రిస్టినా చోంగ్తు,కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ ఆర్.వి. కర్ణన్,చీఫ్ ఇంజినీర్ పి. దేవేందర్,సిహెచ్. చలపతిరావు,డి. సురేందర్‌రెడ్డి,ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్,హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో మహిపాల్, నాంపల్లి మండల తహసిల్దార్ ఎం. ప్రేమ్‌కుమార్‌తోపాటు ఆర్.ఎం.ఓ.లు,ప్రొఫెసర్లు, నర్సింగ్ సూపరింటెండెంట్,యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్

# 24వ వ్యవస్థాపక దినోత్సవం

*మొదటిపేజీ తరువాయి...*

అనంతరం కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ, ఛైర్మన్ మాట్లాడుతూ అడిగిన వెంటనే పెండింగ్ లో ఉన్న ల్యాండ్ లీజు పొడిగింపు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. హాస్పిటల్ భాద్యతలు చేపట్టడం తన పూర్వ జన్మ సుకృతమని తండ్రిగారి వారసత్వాన్ని కొనసాగించడంలో ఎటువంటి లోటు లేకుండా కృషి చేస్తున్నానని తెలిపారు. హాస్పిటల్ నేడు ఈ స్థాయికి చేరుకోవడానికి ఎందరో దాతలు తమ సహాయ సహకారాలు అందించారని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. హాస్పిటల్ మీద నమ్మకంతో ప్రభుత్వాలు కూడా తమకు సహాయం చేస్తున్నదని ఈ నమ్మకాన్ని నిలబెట్టుకొనేలా తాము పని చేస్తామని చెప్పారు. సంస్థ ఎలాంటి వివక్ష లేకుండా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు తన సేవలు అందిస్తుందని త్వరలోనే హాస్పిటల్ సేవలను మరింత ఎక్కువ మందికి చేర్చడానికి విస్తరిస్తున్నామని అందుకు ప్రభుత్వం నుండి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

చివరగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏ .రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆలోచనతో ఏర్పడ్డ ఈ ఆసుపత్రి 24ఏళ్లుగా కోట్లాది మందికి సేవలందించడం సంతోషం అని అన్నారు. పేదలకు సేవలందించే ఉద్దేశంతో ఆనాడు ఎన్టీఆర్ ఈ ఆసుపత్రి నిర్మాణానికి పూనుకున్నారని, ఎన్టీఆర్ ఆలోచన విధానాలను కొనసాగించాలని చంద్రబాబు నాయుడు ఆసుపత్రిని పూర్తి చేసి పేదలకు సేవలు అందించేలా చేశారన్నారు. పేదలకు వైద్య సేవలు అందించాలన్న ఎన్టీఆర్ ఆలోచనలు అమలవుతున్న తీరు చూసి ఆయన మనల్ని స్వర్గం నుంచి ఆశీర్వదిస్తారన్నారు. ఆసుపత్రికి సంబంధించి ఎలాంటి సహకారం కావాలన్నా తమ ప్రభుత్వం అండగా ఉంటుందని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

అభివృద్ధి, సంక్షేమంలో చంద్రబాబు నాయుడుతో పోటీ పడి పని చేసే అవకాశం నాకు వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పేర్కొంటూ అభివృద్ధి, సంక్షేమంలో ప్రపంచానికి తెలుగు రాష్ట్రాలు ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణలో హెల్త్ టూరిజం హబ్ ను ఏర్పాటు చేయాలని మా ప్రభుత్వం ఆలోచిస్తోందని అక్కడ అన్ని రకాల వైద్య సేవలు అందేలా హెల్త్ టూరిజం హబ్ ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడించారు. ఇందులో బసవతారకం ఆసుపత్రికి చోటు ఖచ్చితంగా ఉంటుందని తద్వారా సంస్థ విస్తరణకు అవకాశం ఉంటుందన్నారు. వెయ్యి ఎకరాల్లో హెల్త్ టూరిజం హబ్ ను ఏర్పాటు చేయాలనుకుంటున్నామని ప్రపంచ దేశాల నుంచి ఎవరైనా హైదరాబాద్ కు వస్తే అన్ని రకాల వైద్య సేవలు అందుతాయనేలా తీర్చిదిద్దుతామని తెలిపారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు తన వారసులకు రాజకీయం, సంక్షేమం వారసత్వంగా ఇచ్చారని పేర్కొంటూ ఎన్టీఆర్ కుటుంభంలోని మూడో తరం కూడా దీనిని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నానని వారు ఇందులో కీలక పాత్ర పోషించాలని సూచించారు.

# సీనియర్ సిటిజన్ కోసం అండగా ఉంటా.. ఎమ్మెల్యే గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్, వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లో వినాయక పార్క్ లో సీనియర్ సిటీజన్స్ యోగ భవనం కు వచ్చే వారి కోసం ఎమ్మెల్యే గాంధీ స్వంత నిధులతో రూ. 5 లక్షల రూపాయల అంచనావ్యయం తో చేపట్టబోయే లిఫ్ట్ నిర్మాణం పనులకు మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ యోగ కోసం వచ్చే వారికి, మహిళలకు ,సీనియర్ సిటిజన్ వాళ్ళ సౌకర్యార్థం లిఫ్ట్ ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. వారి సౌకర్యార్థం కోసం నా స్వంత నిధులతో రూ. 5 లక్షల రూపాయలతో లిఫ్ట్ ఏర్పాటు చేయడం జరుగుతుంది అని చెప్పారు. మహిళలకు, సీనియర్ సిటీజన్స్ ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, సీనియర్ సిటీజన్స్ కోసం అన్ని రకాల మౌలిక వసతులు కలిపిస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. లిఫ్ట్ సౌకర్యార్థం వలన మెట్లు ఎక్కకుండా సులువుగా ఉంటుంది అని, లిఫ్ట్ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులో కి తీసుకువస్తామని తెలిపారు. ఏ చిన్న సనస్య ఎదురైన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి , రాంచందర్, వెంకటేశ్వర్లు, సుదర్శన్ రెడ్డి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జ్యువెలరీ షాప్ దోపిడీ కేసును 24 గంటల్లో ఛేదించిన పోలీసులు

*మొదటిపేజీ తరువాయి...*

మేడ్చల్‌లోని ఓ నగల దుకాణంలో చోరీకి నిందితులు విఫలయత్నం చేశారని, ఇద్దరు నిందితులు జువెలరీ షాప్ లోకి చొరబడ్డారు. ఆ క్రమంలో షాప్ ఓనర్స్ ను చంపడానికి కూడా వెనకాడ లేదన్నారు. రాబరికి పాల్పడుతున్న సమయంలో షాప్ ఓనర్ కేకలు పెట్టారని, వారి మీద దాడి చేసి నిందితులు పరారయ్యారు.. ఈ కేసులో ముగ్గురి భాగస్వామ్యం ఉందని డీసీపీ కోటిరెడ్డి తెలిపారు. ఈ కేసులో నిందితులు హైదరాబాద్‌కు సంబంధించిన వారేనని ఆయన తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితులు నజీమ్ అజీజ్ కొటాడియా.. షేక్ సోహెల్.. అని, నిందితులు రాబరికోసం చోరీ చేసిన బైక్‌ను వినియోగించారని తెలిపారు. నిందితులు బైక్ను ఓయూ పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీ చేశారని, చోరీ చేయడానికి ముందు నిందితులు మూడుసార్లు రెక్కీ నిర్వహించారన్నారు. సుమారు పదిచోట్ల రెక్కీ నిర్వహించి మేడ్చల్లో దోపిడీకి యత్నించారని, నిందితులను పట్టుకోవడం కోసం సుమా 200 సిసి కెమెరాలు జల్లెడ పట్టామని పేర్కొన్నారు. బైక్ నెంబర్ ఆధారంగా దర్యాప్తు చేపట్టినప్పుడు చోరీ చేసిన బైక్ గా గుర్తించామని, ఇటీవల చాధర్ ఘాట్ లో జరిగిన చోరీ నిందితుడు కోటడియా పాత్ర ఉందన్నారు. ముందుగా కోటాడియా అరెస్ట్ చేసాం.. అతని ద్వారా షేక్ సోహెల్ అరెస్ట్ చేసామని, ఇద్దరికీ జైలులో పరిచయం ఏర్పడిందన్నారు. ఇద్దరు నిందితులకి సహకరించిన మరొక వ్యక్తి పరారీలో ఉన్నాడని డీసీపీ కోటిరెడ్డి వెల్లడించారు.



# సీతారాంబాగ్‌లోని శ్రీజగన్నాథ్‌స్వామి మఠంలో జేష్ట మాసం స్నాన్ పూర్ణిమ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃసీతారాంబాగ్‌లోని శ్రీజగన్నాథ్‌స్వామి మఠంలో శనివారం సాయంత్రం జేష్ట మాసం స్నాన్ పూర్ణిమ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో త్రిదండి వ్రతథర్ రామానుజ అహోబిలం జీయ్యర్ స్వామి,అచ్యుత్ రామానుజం స్వామిలు స్వామివారి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ,దివ్య రమన్న,ధన్‌రాజ్ సోనీ,శ్రీగోపాల్ సోనీ,నరసింగ్‌దాస్ కసట్,గులాబ్ దేవ్‌డా,రిథేష్ జాగిర్దార్,ఆలోక్ శుక్లా,మునీతా చౌదరీ, సోనమ్ శుక్లా, స్వికృతిలు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL SENIOR CIVIL JUDGE-Cum- III ADDL ASST SESSIONS JUDGE, RANGAREDDY DISTRICT
AT:L.B. Nagar
OS No. 287of 2024
BETWEEN:
Sri. PalarapuYadagiri Reddy& Others ...Plaintiffs
AND
1.All Concerned
2.The Tahasildar
Saroornagar Mandal ... Defendants
NOTICE
Please take notice that above named Plaintiffs have filed the above Suit to declare the Plaintiffs as legal heirs-cum-successors of Late. Smt. P. Sunanda W/o. Sri. P. Yadagiri Reddy in respect of immovable property in the Schedules below. Anybody who has objection/Claim in the above case can appear in the Court either in person or through the duly instructed Counsel to answer all the material questions on 31/07/2024 at 10.30 AM and are directed to produce the documents upon in support of their defence.
SCHEDULE "A" PROPERTY
All that Premises Bearing Semi-Finished Flat No. 402, in Fourth Floor of the complex known as "SAIKRUPA'S HABITAT - I" with a Plinth Area 1470 Sq. Ft including common area and Car Parking Area along with undivided share of Land admeasuring 66 Sq. Yardsout of Plot Nos. 394 &395 total admeasuring area 534 Sq. Yards or 446.48 Sq. Meters (i.e., each Plot admeasuring 267 Sq. Yards) in Survey Nos. 12 to 16 situated at Ward No. 3, Block No. 12, Rock Town Colony, in Thummabowli Village, Saroornagar Mandal, Ranga reddy District, within the limits of L.B. Nagar Circle, Greater Hyderabad Municipal Corporation, Registration Sub-District Saroornagar. Boundaries for the Entire Land:
North: Plot No. 396 East: 30'Wide Road
South: Plot No. 393 West: Plot Nos. 400 & 401 Boundaries for the Flat No. 402:
North: Corridor & Lift East: Open to Sky
South: Open to Sky West: Open to Sky
Take Notice that in case no objections are received on the said date, the case will be heard and determined in your absence.
(BY ORDER OF THE COURT)
Sd/- A. Bharath Kumar Reddy
Advocates, H.No. 10-2-7/A, Flat No. 202, Kedar Abode, A-C Guards, Hyderabad - 500 004 Ph: 9959391029

# కాలనీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### గచ్చిబౌలి సాయి ఐశ్వర్య కాలనీలో పర్యటించిన కార్పొరేటర్





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ లో నెలకొన్న సమస్యలకు సత్వరమే చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు.శనివారం డివిజన్ పరిధిలోని ఖాజాగూడ సాయి ఐశ్వర్య కాలనీలోస్థానికుల విజ్ఞప్తి మేరకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కాలనీ వాసులు కలిసితో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలపై సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందని అన్నారు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి .ఈ సందర్భంగా తమ కాలనీలో భూగర్భడ్రైనేజీ, మంచినీటి సరఫరా పూర్తయిన ప్రాంతాల్లో సీసీ రోడ్డులు రోడ్లు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని కోరారు. దీంతో అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గారు ఆదేశించారు. స్థానికంగా ఉన్న మురుగు నీటి కాలువ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవటం జరుగుతుందని, సరైన చర్యలు తీసుకోకపోవటం, శుభ్రం చెయ్యకపోవటం వల్ల తరచూ అనారోగ్య పాలుకావాల్సి వస్తోందని కాలనీ వాసులు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గారి దృష్టికి తీసుకుని వచ్చారు.కావున తక్షణమే చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరారు. వెంటనే తగు చర్యలు తీసుకోని, మురుగు కాలువ పనులు చేపడాతమని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. అనంతరం తమ కాలనీలో ఉన్న పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్, చిల్డ్రెన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం, మరియువిద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గచ్చిబౌలి డివిజన్ కార్పొరోటర్ గంగాధర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పర్చే దిశగా పని చేస్తున్నామన్నారు.పక్కా ప్రణాళికతో భవిష్యత్తులో జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. పెరుగుతున్న జనాభా దృశ్య డ్రెయినేజీ పైప్ లైన్ దయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్ధంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో జి.హెచ్.ఎం.సి, డీఈ విశాలాక్షి, ఏఈ జగదీష్, సాయి ఐశ్వర్య రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసిషన్ కమిటీ సభ్యులు, ప్రభాకర్ ,అమిత్ భరద్వాజ్,భాగ్య లక్ష్మి, నర్సింహా మూర్తి, అశోక్ రాజు,రమణి రామ చంద్ర రావు,విజయ కుమార్,రమణి, సాయి ఐశ్వర్య కాలనీ వాసులు రామ్ చందర్ రావు చిట్టి బాబు మహేష్,ఈశ్వర్,శ్రీధర్, విజయ్, సతీష్ చంద్ర మురళి,అతుల్,మనీష్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు శివ సింగ్ ,తిరుపతి సీనియర్ నాయకులు, సుధాకర్ రాజేష్,అరుణ్ కృష్ణ బన్నీ,కిశోరె ఈశ్వరయ్య,సతీష్ నర్సింగ్ నాయక్,స్థానిక నేతలు, సాయి ఐశ్వర్య కాలనీ వాసులు,సభ్యులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం సులోచన 'మాటల చెట్టు'కవిత్వం ఆవిష్కరణ

### 'మనిషికి భరోసా ఇచ్చేది కవిత్వమే' : నందని సిధారెడ్డి



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : తెలంగాణ రచయితల సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయురాలు గడ్డం సులోచన రచించిన 'మాటల చెట్టు' కవిత్వం పుస్తకం ఆవిష్కరణ సభ రవీంద్రభారతిలో ఘనంగా జరిగింది.తెలంగాణసాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు డా.నందిని సిధారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా.నాళేశ్వరం శంకరం, కవి డా.ఉదారి నారాయణ,గాయకుడు వాకిటి రాంరెడ్డి పాల్గొన్నారు తెలంగాణ రచయితల సంఘం జంటనగరాల శాఖ అధ్యక్షుడు కందుకూరి శ్రీరాములు సభను సమన్వయం చేసారు.ఈ సందర్భంగా డా.నందిని సిధారెడ్డి స్ఫూర్తివంతంగా ప్రసంగించారు. 'ఆత్మీయత మనలో ఉండాలి' అని కవుల మనసు నిండుగా ఉండాలని డా.నందిని సిధారెడ్డి అన్నారు. పిసినారి కవులు డబ్బులే కాదు ప్రేమను కూడా పంచరని ఆగ్రహం వ్యక్తం చేసారు.మనిషే మాటల చెట్టు అన్నారు.'ఏమీ ఆశించకుండా కాయలు,నీడలు,గాలి,వనరులసంపదనంతా చెట్టు ఇస్తుంది.నిస్వార్థమైన మనిషికూడా చెట్టే' -అని సిధారెడ్డి పేర్కొన్నారు. విలువలు,స్పందన, ప్రేమతో ఉండేవాడే మనిషి అని వీటన్నింటిని కలిపితే మనిషి మాటల చెట్టు అవుతాడ ని సిధారెడ్డి అన్నారు.మట్టివాసనకు మనిషి ఆరోగ్యాన్ని బాగు చేసే అవకాశం ఉందనే ఆరోగ్యసూత్రం వైద్యం నాడు ఉండేదన్నారు.'మన కణంకణంలోని మూల కణం మట్టేకదా' అని కవయిత్రి పేర్కొనడం బావుందన్నారు. బండి సంజయ్ కేంద్రమంత్రి అయ్యాక తన కరీంనగర్ వెళ్ళి నేలకు సాష్టాంగ నమస్కారం చేయడం,పుట్టిన నేలకు మర్యాదచేయడం గొప్ప విషయమన్నారు. కవి మాటలు పంచే చెట్టు అని సిధారెడ్డి అన్నారు.నీళ్ళు,అన్నం, సుభాషితం మూడు రత్నాలు అని పెద్దలు పేర్కొన్నారని ,కవి విషాన్ని కూడా అమృతమయం చేసి మాటగా మారుస్తాడని అన్నారు. మనిషిని చెడ్డగొట్టే గుణం కవిత్వంలో ఉండదన్నారు. మంచి వైపు నడిపించేది, మేల్కొలిపేది కవిత్వమని అన్నారు.'డబ్బు' హత్యలవైపు హింసవైపు నడిపిస్తుందన్నారు.సాంకేతికతపై కంట్రోల్ ఉండాలన్నారు.గడ్డం సరోజిని– గడ్డం రంగారెడ్డి (కవయిత్రి తల్లిదండ్రులకు)ఈ కవిత్వాన్ని అంకితమిచ్చింది కవయిత్రి. సమాజం బాగుపడేందుకు రచయిత్రి కవిత్వం ఉపకరిస్తుందని డా.నాళేశ్వరం శంకరం పేర్కొన్నారు. కవయిత్రి గడ్డం సులోచన స్పందిస్తూ సమాజంలో ప్రేమ లోపించిందని ఆవేదన చెందారు. కవిత్వం ఇచ్చే గౌరవం గొప్పదన్నారు. కవయిత్రి భర్త కొమ్మిడి లక్ష్మీనారాయణరెడ్డి ,కవయిత్రి బంధువులు,ఆత్మీయులు,స్నేహితులు పెద్దసంఖ్యలో ఈ సభ లో పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పాదయాత్ర చేసి సమస్యలు పరిష్కరిస్తా : బండి రమేష్

కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో క్షేత్రస్థాయిలో పాదయాత్ర నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తానని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. బాలాజీ నగర్ డివిజన్లో శనివారం బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులతో అప్పటికప్పుడే ఫోన్లో మాట్లాడారు. ముందుగా డివిజన్ పరిధిలోని జె ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ గృహాలను, బెడ్ రూమ్ ఇళ్ళను రమేష్ పరిశీలించారు. ఇక్కడ కనీస సౌకర్యాలు లేకపోవడం పరిసరాలన్నీ అపరిశుభ్రంగా ఉండడం సరైన రహదారి, విద్యుత్, తాగునీరు లేకపోవడం అపార్ట్మెంట్లో లిఫ్టు ఏర్పాటు చేయకపోవడపై రమేష్ దృష్టికి తీసుకొచ్చారు. అన్ని మరమ్మత్తులు పూర్తిచేసి సౌకర్యాలు ఏర్పాటు చేసి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన రమేష్ ఈ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉందని దీనిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందని అసలైన లబ్ధిదారుల ఎంపిక అనంతరం కేటాయింపులు చేయనున్నట్టు పేర్కొన్నారు. అనంతరం కెపిహెచ్బి కాలనీ మూడో ఫేస్ లో ఉన్న బతుకమ్మ కుంట పార్కును పరిశీలించారు. ఈ పార్కు స్థలంలో అక్రమంగా గుడిసెలు వేసుకొని



నివాసముంటున్న కొందరు వ్యక్తుల పై స్థానికులు ఫిర్యాదు చేయగా డిప్యూటీ కమిషనర్ రమేష్ తో ఫోన్లో మాట్లాడి వెంటనే వాటిని తొలగించాల్సిందిగా ఆదేశించారు. పార్క్ లోని చెట్లను కొట్టి మూడు నెలలు అయినా వాటిని తొలగించ లేదంటూ స్థానికులు చెప్పడంతో బండి రమేష్ మున్సిపల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతోపాటు పక్కనే ఉన్న మరో రెండు పార్కులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ నెలకొన్న సమస్యలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ ఏ బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, వేణు, తూము వేణు, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్, సతీష్ గౌడ్, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు రాఘవేంద్ర, అరవింద్ రెడ్డి, శివచౌదరి చున్ను పాషా తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డిను ఘనంగా సత్కరించిన సికింద్రాబాద్ ఫిషర్స్ సంఘం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్ అసెంబ్లీకి విచ్చేసిన సందర్భంగా సికింద్రాబాద్ ఫిషర్స్ సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముటా గణేష్ సికింద్రాబాద్ జిల్లా ఫిషరీస్ కన్వీనర్, నీలి శ్రీనివాస్, బంగారి ఆంజనేయులు, ఏంపటి భాస్కర్, కంటే నాగరాజు, రాజు, ఈ.బి. అశోక్, బి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముక్కు ద్వారా మెదడులో కణితుల తొలగింపు

- కామినేని ఆస్పత్రిలో రెండు రోజుల సదస్సు
- దేశవ్యాప్తంగా పలు నగరాల నుంచి హాజరైన ముఖ్యులు





హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: సాధారణంగా మెదడులో వచ్చే కణితులను తొలగించాలంటే కపాలాన్ని పగలగొట్టి, పై నుంచి దాదాపు 10 సెంటీమీటర్ల మేర లోపలకు వెళ్లి.. అప్పుడు తీస్తారు. దీనివల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతాయి. దీన్ని అధిగమించడానికి ఇటీవలి కాలంలో ఎండోస్కోపిక్ స్కల్ బేస్ సర్జరీలు ప్రాచుర్యం పొందాయి. వీటి గురించి తెలుగు రాష్ట్రాల్లోని వైద్యులకు అవగాహన కల్పించేందుకు నగరంలోని కామినేని ఆస్పత్రిలో రెండు రోజుల పాటు ఒక కెడావరిక్ వర్క్ షాప్ నిర్వహించారు. ఆస్పత్రి ప్రాంగణంలోని ఇందిరా ఆడిటోరియంలో జూన్ 22,23 తేదీల్లో నిర్వహించిన ఈ వర్క్‌షాప్ లో ప్రధానంగా న్యూరో ఎండోస్కోపీ సర్జరీల గురించి చర్చించారు. దేశవ్యాప్తంగా 120 మందికి పైగా వైద్యులు ఈ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఢిల్లీ, చండీగఢ్ పీజీఐలు, నిమ్‌హాన్స్ , ఎయిమ్స్ లాంటి ప్రఖ్యాత ఆస్పత్రుల నుంచి ప్రొఫెసర్లు హాజరయ్యారు. ఆపరేషన్ టేబుల్ మీద ఏం చేయాలి,దాన్ని ఎలా నేర్చుకోవాలన్న అంశాలు ఈ రెండురోజుల వర్క్‌షాప్‌లో వివరించారు. ప్రాథమిక స్థాయి సర్జరీల నుంచి అత్యున్నత స్థాయి వాటి వరకు ఎలా చేయాలో నిపుణులు చెప్పారు. జాతీయ స్థాయి వైద్య విద్యా సంస్థల నుంచి సీనియర్ ఫ్యాకల్టీ వచ్చి.. ముందుగా ఆడిటోరియంలో క్లాసులు చెప్పడంతో పాటు తర్వాత మృతదేహాల మీద ఈ సర్జరీలను ప్రత్యక్షంగా చేసి చూపించారు. వీరితో పాటు ప్రపంచ ప్రఖ్యాత స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి స్కల్ బేస్ డైరెక్టర్లు కూడా ఈ సమావేశానికి జూమ్ ద్వారా హాజరయ్యారు. వీరు నేర్పిన టెక్నిక్‌లను రెసిడెంట్లు, జూనియర్ వైద్యుల నుంచి మొదలుపెట్టి.. తెలుగు రాష్ట్రాల్లోని వివిధ నగరాలు, పట్టణాల నుంచి వచ్చిన వైద్యులు కూడా నేర్చుకున్నారు. వచ్చినవారిలో ఎక్కువ మంది న్యూరోసర్జన్లు ఉండగా, సుమారు 10 మంది వరకు ఈఎన్‌టీ సర్జన్లు కూడా పాల్గొన్నారు. మెదడు మధ్యభాగంలో ఉండే కణితులను తొలగించాలంటే ముందుగా కపాలం పగలగొట్టి, లోపలకు వెళ్లి.. అక్కడున్న కణితిని తీయాలి. అదే ముక్కుద్వారా అయితే చాలా సులభంగానే కణితి ఉన్న ప్రాంతానికి చేరుకోవచ్చు. దానివల్ల 10 సెంటీమీటర్ల మెదడును పాడు చేయక్కర్లేదు. కేవలం 2 సెంటీమీటర్ల మేర మాత్రమే కట్ చేస్తే సరిపోతుంది. పిట్యుటరీ ట్యూమర్లు, స్కల్ బేస్ ట్యూమర్ల చికిత్సకు దీన్ని వాడుతారు. ఇలాంటి శస్త్రచికిత్సల కోసం ఒకప్పుడు అయితే బెంగళూరు నిమ్‌హాన్స్, లేదా ఢిల్లీ ఎయిమ్స్ లాంటి ఆస్పత్రులకు వెళ్లాల్సి వచ్చేది. అది అవసరం లేకుండా హైదరాబాద్‌లోనే చేయగలుగుతున్నాం. ఇకమీద ఇలాంటి సదస్సులలో పాల్గొన్న వైద్యులు 2టైర్ నగరాల్లో కూడా చేయగలరు, దానివల్ల పేషెంట్లకు ఎంతో ప్రయోజనం ఉంటుందని ఈ సదస్సుకు ఆర్గనైజింగ్ సెక్రటరీగా వ్యవహరించిన డాక్టర్ శిఘాకొల్లి రమేష్ తెలిపారు. కార్యక్రమానికి ఆర్గనైజింగ్ ఛైర్మన్‌గా డాక్టర్ ఎంఎ జలీల్, కోశాధికారిగా డాక్టర్ అరుముళ్ల శివసాయి వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రధానంగా కామినేని ఆస్పత్రి సీఓఓ డాక్టర్ గాయత్రి కామినేని, లక్నో ఎస్‌జీపీజీఐ ప్రొఫెసర్ ఆఫ్ న్యూరోసర్జరీ డాక్టర్ అవధేష్ జైస్వాల్, ముంబయి బాంబే హాస్పిటల్స్ ప్రొఫెసర్, హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రి ప్రొఫెసర్, హెడ్ ఆఫ్ న్యూరోసర్జరీ డాక్టర్ మానస్ పాణిగ్రాహి, త్రివేండ్రం ఎస్‌సీటీఐఎంఎస్‌టీలో అడిషనల్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రకాష్ నాయర్, విజయవాడఅను ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూరో అండ్ కార్డియాక్ సైన్సెస్‌లో కన్సల్టెంట్ న్యూరోసర్జన్, డాక్టర్ రమేష్ తీగల, చండీగఢ్ పీజీఐఎంఈఆర్ ప్రొఫెసర్ ఆఫ్ న్యూరోసర్జరీ డాక్టర్ ఎస్ఎస్ దండపాణి, హైదరాబాద్ ఏఐజీ ఆస్పత్రి హెచ్‌ఓడీ, డైరెక్టర్ ఆఫ్ న్యూరోసర్జరీ డాక్టర్ సుబోధ్ రాజు పాల్గొన్నారు.

# మందకృష్ణ సొంత లాభం కోసం దళితులను విడదీసే చర్యలను మానుకోవాలి

▶▶ మందకృష్ణ మాదిగ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం ▶▶ తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ నేతలు వెల్లడి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సొంత లాభం కోసం ఎస్సీ వర్గీకరణ పేరిట మందకృష్ణ మాదిగ దళితులను విభజించి రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా నష్టపరిచే చర్యలకు పూనుకుంటున్నాడని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రామచందర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేఏసీ చీఫ్ కోఆర్డినేటర్ కే బాలకృష్ణ, ఉపాధ్యక్షులు ఎస్ నాను, బిట్ల శ్రీనివాస్, దాసరి భాస్కర్, తాలూకా అనిల్, తిమ్మరాజు ,చంద్రశేఖర్ ,రమేష్ లతో కలిసి చైర్మన్ చెరుకు రామచందర్ మాట్లాడారు... ఎస్సీ వర్గీకరణ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా , మంద కృష్ణ మాదిగ , బిజెపి గౌరవించడం లేదని ఆవేదన చెందారు. రానున్న జులై ఏడున కవాతు నిర్వహణ పేరుతో దళితుల ఐక్యతను విచ్ఛిన్నం చేసే కుట్రలకు తెరలే పాడని చెప్పారు. దేశవ్యాప్తంగా దళితులు, గిరిజనులు, ఆదివాసీలపై బిజెపి చేస్తున్న దాడులను మందకృష్ణ ఖండించకపోవడం సిగ్గుచేటు అన్నారు. అసెంబ్లీ, లోక్సభ ఎన్నికల్లో బిజెపిని సపోర్టు చేసి దళితులకు తీవ్ర ద్రోహం చేశాడని ధ్వజమెత్తారు. దళితుల రిజర్వేషన్లను కాపాడుతున్న కాంగ్రెస్ వెంటే గత ఎన్నికల్లో దళితులు నిలిచారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మాలలు మాత్రమే రాజకీయంగా ముందంజలో ఉన్నారు అనడం హాస్యాస్పదమన్నారు. వరంగల్లో దళితురాలైన కడియం కావ్య కు మాలలు సైతం వెంటనే నిలిచారనే విషయాన్ని మందకృష్ణ గుర్తించాలన్నారు. మాలలు గురించి మాట్లాడే అర్హత మందకృష్ణకు లేదని హెచ్చరించారు. బిజెపిని సపోర్ట్ చేస్తున్న మందకృష్ణ మాదిగల అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్, పదవులు తెచ్చుకోవాలని కోరారు. ఇటీవల మాలలపై మందకృష్ణ మాదిగ చేస్తున్న వ్యాఖ్యలను మాల సంఘాల జేఏసీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.

# పేద బ్రాహ్మణ విదేశీ విద్య బాధితుల పోస్ట్ కార్డ్ ఉద్యమం

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :రాష్ట్ర తెలంగాణ బ్రాహ్మణ సేవ సంఘ సమాఖ్య ప్రా%శీ%తీయ కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ రావు ఆధ్వర్యములో దిల్సుఖ్నగర్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడిచేర్ల నాగేశ్వర సిద్ధాంతి ప్రభుత్వానికి తెలిసే విధంగా పోస్ట్ కార్డ్స్ ఉద్యమాన్ని ప్రారంభించారు.ఆయన మట్లాడుతూ అన్నిసంఘుల వాళ్ళు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలి. ప్రతి బ్రాహ్మణుడు ఒక పోస్ట్ కార్డు ను పంపించాలని అన్నారు. వక్కలంక శ్రీనివాస్ రావు మాట్లాడుతూ "బ్రాహ్మణ సంక్షేమ పరిషత్" లో వివేకానంద విదేశీ విద్యా పథకం ద్వారా సాంక్షన్ లెటర్స్ పొంది ఆరు నెలలైనా ఇంకా అమౌంట్ రిలిజ్ కాకపోవడంవల్ల వందలాది మంది అప్పులు చేసి విదేశాలకు ఉన్నత చదువులకు పంపిన విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదనను అర్థం చేసుకుని మరియు వ్యాపారాల నిమిత్తం బెస్ట్ స్కీంకి సాంక్షన్ చేసి నిధులను వెంటనే విడుదలకు ఆదేశాలు జారీ చేయలని వక్కలంక శ్రీనివాస్ రావు అన్నారు. త్వరలో హైదరాబాద్ లో అన్ని సంఘాల వారితో పోస్ట్ కార్డ్స్ ఉద్యమాన్ని మొదలపెడతామని అయన



అన్నారు.మీ మీధ ఎంతో విశ్వాసంతో మిమ్మల్ని మా నాయకులు గా ఎన్నుకున్నాము, బ్రాహ్మణులు సమాజహితం కోరుకునేవారు అలాంటి పేద బ్రాహ్మణులను మీరు ఆదుకుంటారని ఆశతో, ఈకార్యక్రమంలో స్త్రీ శక్తీ అనురాధ, నాగరాజ్, అన్నంభోట్ల పవన్, రఘునందన్ పాలుగోన్నారు.

# ది వరల్డ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ - యానిమేషన్, ఫిల్మ్, గేమింగ్" అనే అంశంపై టి.హబ్లో సమావేశం



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : తెలంగాణ వి.ఎఫ్.ఎక్స్ యానిమేషన్ మరియు గేమింగ్ అసోసియేషన్ మరియు సహకారంతో ఇండో–అమెరికన్ చాంబర్ ఆఫ్ కామర్స్ సేవలపై జాతీయ కమిటీ "ది వరల్డ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ – యానిమేషన్, ఫిల్మ్ మరియు గేమింగ్" అనే అంశంపై టి.హబ్ లో పూర్తిరోజు సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ నుండి యానిమేషన్, గేమింగ్ మరియు వి.ఎఫ్.ఎక్స్ మరియు సినిమాల ప్రచారం తో పాటు ప్రపంచ యానిమేషన్, గేమింగ్ మరియు వి.ఎఫ్.ఎక్స్ మరియు ఫిల్మ్ లలో భారతదేశం మొదటి స్థానంలో ఉందనీ అన్నారు.అంతేకాకుండా తెలంగాణ నుండి హాలీవుడ్ అవుట్సోర్స్ చేసిన 3000 కి పైగా సినిమాలు చేశారని అన్నారు.సోనీ, కామ్కాస్ట్, నెట్ఫ్లిక్స్ మరియు వార్నర్బ్రోస్ డిస్కవరీ వంటి పెద్ద అవుట్సోర్సింగ్ కంపెనీలు భారతదేశంలో పెద్ద పెట్టుబడులను కలిగి ఉన్నాయని , ఇండో–అమెరికన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అనేది ఈ రంగాన్ని ప్రోత్సహించడానికి కీలకమైన ఛాంబర్ అని అన్నారు.యానిమేషన్, గేమింగ్, వివిఫ్ఎక్స్ మరియు ఫిల్మ్ ఇండస్ట్రీలో ఇండో–యుఎస్ వాణిజ్యం యొక్క భవిష్యత్తు గణనీయమైన వృద్ధి సామర్థ్యంతో ఆశాజనకంగా ఉందని ఐ. ఎ .సి. సి జాతీయ అధ్యక్షుడు పంకజ్ బోహ్రా అన్నారు. పెరుగుతున్న డిమాండ్ మరియు నిరంతర ఆవిష్కరణలు భారతదేశంలో ఈ రంగాన్ని ప్రోత్సహించడానికి ప్రధాన కారకాలనీ అన్నారు.స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఐ.టి.అండ్ సీ డిపార్ట్మెంట్ ఆఫ్ తెలంగాణా ప్రభుత్వం జయేష్ రంజన్, సభ్యులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, వి.ఎఫ్.ఎక్స్, యానిమేషన్ మరియు గేమింగ్లకు తెలంగాణ ప్రధాన గమ్యస్థానమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ ఎకో సిస్టమ్స్లో స్టార్టప్లకు ఎంతగానో సహాయం చేస్తున్న ఈ రంగానికి ఎంటర్ప్రెన్యూర్షిప్ సెంటర్ అయిన ఇమేజ్ ఇంక్యుబేషన్ను ప్రారంభించిందని ఆయన తెలియజేశారు. రాఘవన్ శ్రీనివాసన్ – వాణిజ్య, వ్యవహారాల సలహాదారు, యూ.ఎస్. కాన్సులేట్ జనరల్, హైదరాబాద్ మరియు వి. మధుసూదన్ – చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రాజెక్ట్స్, పరిశ్రమలు %డ% వాణిజ్య విభాగం, తెలంగాణ ప్రభుత్వం ఈ సందర్భంగా ప్రసంగించారు.

# పెండింగ్ డి.ఏ.ల విడుదలకు తగిన చొరవ తీసుకోవాలంటూ టి.ఎన్.జి.ఓ.కేంద్ర సంఘం నేతలు

సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃటి.ఎన్.జి.ఓ.ఉద్యోగులకు న్యాయబద్ధంగా రావల్సిన పెండింగ్ డి.ఏ.ల విడుదల జేసేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్,రాజకీయ జె.ఏ.సి. చైర్మన్ ఫ్రొ.కోదండరాంలను టి.ఎన్.జి.ఓ.యూనియన్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.హుస్సేనీలు మర్యాద పూర్వకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి, అనంతరం వినతిపత్రం అందజేశారు. శుక్రవారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఉద్యోగ,ఉపాధ్యాయ పెన్షనర్లకు బకాయి పడిన డి.ఏ.లను విడుదల చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అందుకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్,ఫ్రొ. కోదండరాంలు సానుకూలంగా స్పందించి,ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్రెడ్డి దృష్టికి తీసుకువచ్చి పెండింగ్ డి.ఏ.,ఐ.ఏ. విడుదలకు సహకరిస్తామని తెలిపినందుకు టి.ఎన్.జి.ఓ. సంఘం పక్షాన వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ,ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై తగిన చర్యలు తీసుకోవాలని మారం జగదీశ్వర్,ఎస్.ఎం. హుస్సేనీలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మారం జగదీశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



ఎస్.ఎం. ముజీబ్,కోశాధికారి రామినేని శ్రీనివాస్రావు,ఉపాధ్యక్షులు ఎస్. ఉమాదేవి,గోవర్ధన్రెడ్డి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పాదయాత్ర చేసిన జగదీశ్వర్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ లోని భాగ్యనగర్ కాలనీలో సమస్యలపై శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ పాదయాత్ర నిర్వహించారు. భాగ్యనగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కాలనీలోని రహదారుల్లో ఫుట్ పాత్ లపై వెలసిన షాపుల వలన, రోడ్లపై అక్రమ పార్కింగ్ లతో పాదచారులు పడుతున్న ఇబ్బందులు, ఆటో డ్రైవర్ల ఆకృత్యాలు, జాతీయ రహదారి పైన జరిగే అసాంఘిక కార్యకలాపాలపై తగిన చర్యలు తీసుకోవాలని జగదీశ్వర్ గౌడ్ , కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాస్ రావు, ఇన్స్పెక్టర్ కృష్ణమోహన్ కాలనీవాసులు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ త్వరలోనే సమస్యలని పరిష్కారమయ్యేవిధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, భానుప్రసాద్, రామరాజు, సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి డివిజన్ ఏవిబిపురం లోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఆలయ 18వ వార్షికోత్సవ సందర్భంగా శనివారం స్వామివారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్షికోత్సవ సందర్భంగా ఆలయంలో నిర్వాహకులు హోమం ఇతర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, దారాసింగ్, వాసు, రమణ రావు, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సిద్ధాంతకర్త ఫ్రొ. జయశంకర్ చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎస్. ముజీబ్హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃటి.ఎన్.జి.ఓస్.యూనియన్ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో శుక్రవారం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎసఎం.హుస్సేనీ(ముజీబ్) ఆధ్వర్యంలో తెలంగాణ ఉధ్యమకారుడు,తెలంగాణ సిద్ధాంత కర్త,భారతీయ విద్యావేత్త,సామాజీక కార్యకర్త స్వర్గీయ ఆచార్య కొత్తపల్లి జయశంకర్గారి 13వ వర్ధంతిని పురస్కరించుకుని ముజీబ్హుస్సేనీ ప్రత్యేకంగా జయశంకర్గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1952 నాన్ ముల్కీ గో బ్యాక్....ఇడ్లీ సాంబర్ గో బ్యాక్ ఉధ్యమంతో తెలంగాణ రాష్ట్ర హోదాకోసం ఉధ్యమ ప్రయత్నాలు చే పట్టిన తెలంగాణ ఉధ్యమకారుడు ఫ్రొ. జయశంకర్అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్కుమార్,ప్రతినిధులు కె.ఆర్. రాజ్కుమార్, ఉమర్ఖాన్,శ్రీధర్నాయుడు,గీతా, సుజాత, మహ్మద్ వహీద్,ఇతర యూనిట్ అధ్యక్ష,కార్యదర్శులు,మిత్రులు పాల్గొన్నారు.

# నీట్ స్కాం పై దేశ ప్రధాని ఛాయ్ పే చర్చా కార్యక్రమం ఎప్పుడు నిర్వహిస్తారు...?

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఇంటి ముట్టడి విజయవంతం
- విద్యార్థి, యువజన సంఘాల ఐక్య కార్యాచరణ సమితి సంయుక్త డిమాండ్







హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి: నీట్ పరీక్ష రాసిన 24 లక్షల మంది విద్యార్థులు భవితవ్యం పై నోరు మెదపని కిషన్ రెడ్డి కేంద్రమంత్రిగా కొనసాగే నైతిక హక్కు లేదని విద్యార్థి, యువజన సంఘాల ఐక్య కార్యాచరణ సమితి సంయుక్త డిమాండ్ చేశారు. నీట్ యూజీసీ పరీక్షా అంశంపై స్పందించాలని విద్యార్థి, యువజన సంఘాల నేతలు నిన్న కిషన్ రెడ్డి ని అపాయింట్మెంట్ కోరగా ఆహ్వానం అందలేదు, అందుకు నిరసనగా శనివారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన కిషన్ రెడ్డి ఇంటి ముట్టడి చేపట్టగా,తోపులాట జరిగింది. పోలీసులు అరెస్ట్ చేసి నల్లకుంట పోలీస్ ఠాణాకు తరలించారు. కిషన్ రెడ్డి కి గనుల వేలం పాటపై ఉన్న శ్రద్ధ, లక్షలాదిమంది విద్యార్థులు అంశంపై లేకపోవడం సిగ్గు చేటు అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ కి నీట్ పేపర్ లీకేజీ అంశంపై ఛాయ్ పే చర్చా కార్యక్రమాన్ని నిర్వహించేలా కిషన్ రెడ్డి మోడీని అడగాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షను మరల నిర్వహించాలని, పరీక్ష నిర్వహణలో పారదర్శకత లేని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించ కుంటే పోరాటాలను మరింత ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు.అరెస్ట్ అయిన నేతలను సొంతపూచీకత్తుపై విడుదల చేశారు. సుమారు 120మందికి పైగా అరెస్ట్ కావడం జరిగింది.(ఎన్.ఎస్.యు.ఐ) అభిజీద్ యాదవ్, విష్ణు వర్ధన్, విధుర్, (ఏ.ఐ.ఎస్.ఎఫ్) గ్యార క్రాంతి, నెల్లి సత్య, చైతన్య, వంశి, (ఎస్.ఎఫ్.ఐ)రజినీ కాంత్, అశోక్ రెడ్డి, లెనిన్, స్టాలిన్, (పి.డి.ఎస్.యు) ఎస్. నాగేశ్వర రావు, సుమంత్, రుక్మత్ పాష, కోటి, వి.జె ఎస్, ప్రశాంత్, నరేందర్, దిలీప్, శేఖర్, (పి.డి.ఎస్.యు) శ్యామ్, శ్రీనివాస్, ఆసిఫ్, గౌతం, (ఏ.ఐ.వై.ఎఫ్) నెర్లకంటి శ్రీకాంత్, శ్రీమన్, మాజిద్, కళ్యాణ్, (డి.వై. ఎఫ్.ఐ) కోట రమేష్, ఎండి జావెద్, హష్మీబాబు, క్రాంతి, (పి.వై.ఎల్) ఎం. రవి కుమార్, బి.ఎస్ కృష్ణ, కొల్లూర్ భీమేష్, (వై.జె.ఎస్) వీరన్న, జీవన్, కొత్త రవి, సుశీల్ లు పాల్గొన్నారు.

## చొప్పదండీ ఎమ్ఎల్ఏ మేడిపల్లి సత్యంకు సి. ఎమ్. రేవంత రెడ్డి పరామర్శ



ఆల్వాల్, మేజర్ న్యూస్ : చొప్పదండి ఎమ్. ఎల్. ఏ., చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ను తాను నివాసం ఉంటున్న ఆల్వాల్ లోని పంచ శీల అపార్ట్మెంటూ కు శనివారం ముఖ్యమంత్రి రేవంత రెడ్డి , వచ్చి పరామర్శించారు. గురువారం ఎమ్. యే. ఏ., మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి కడుపునొప్పిని భరించలేక ఆత్మహత్యకు పాల్పడిన విషయం తీలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత రెడ్డి, స్థానిక మాజీ ఎమ్. ఎల్. ఏ., మైనాంపల్లి హన్మంత్ రావు, ఇతర కాంగ్రెస్ సీనియర్ నాయకులతో కలసి సత్యం ను పరామర్శించి ఆయన రూపాదేవి చిత్రపటానికి పూలను సమర్పించి నివాళులు అర్పించారు. సత్యం రూప్పాదేవిలా సంతానం అయిన ఇదారు పిల్లలను దగ్గరకు తీసుకోని ఓదార్చారు. సత్యం కుటుంబ సభ్యులకు తానాప్రాఘాద సానుభూతి తెలిపారు. కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## గోషామహల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే టి. రాజాసింగ్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ, మేజర్‌న్యూస్ఃగోషామహల్ ఏమెల్యే టి. రాజాసింగ్ శనివారం నియోజ కవర్గం లోని ము క్తార్‌గంజ్‌లో రూ. 25లక్షల వ్యయంతో సి.సి. రోడ్డు,మెర్రం బస్తీలో రూ. 11లక్షల వ్యయంతో వర్షపునీటి కాలువల నిర్మాణం పనులు, పూల మార్కెట్‌లో రూ. 12 లక్షల వ్యయంతో కొత్త పైప్‌లైన్ నిర్మాణం,రూ. 26లక్షల వ్యయంతో మార్కెట్‌లోనే నూతనంగ సి.సి. రోడ్డు నిర్మాణ పనులను స్థానిక ఏమ్మెల్యే టి. రాజాసింగ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శంకర్ యాదవ్,రాకేష్ జైస్వాల్‌తోపాటు బి.జె.పి.పార్టీల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏమ్మెల్యే రాజాసింగ్,ప్రత్యేకంగా మేద్చల్ ప్రాంతంలో ఓ నగల దుకాణంలోకి దుండగులు బుర్ఖాలు ధరించి,దుకాణంలోను లూటీ చేయడమేగాక, షాపు యాజమాని శేషారాంజీ చౌదరీని కత్తితో దాడి చేయడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడిని ఆయన పరామర్శించారు.

## మేల్కోటి పార్కులో వాకర్స్ బాత్రూంల ప్రారంభోత్సవం

- రూ.5 లక్షల హెచ్ఎండిఏ నిధులతో నిర్మాణం
- ప్రారంభించిన కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : విటల్వాడీలోని మేల్కోటి పార్కులో ఐదు లక్షల హెచ్ఎండిఏ నిధులతో నిర్మించిన బాత్రూములను వాకర్స్ తో కలిసి కార్పోరేటర్ గడ్డం మహాలక్ష్మి గౌడ్ ప్రారంభించారు. శనివారం ఉదయం జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ తో కలిసి కార్పొరేటర్ మాట్లాడారు... పార్క్ కు ఉదయం వచ్చిన వాకర్స్ సరైన వాష్రూమ్స్ లేక ఇబ్బందులు పడటం గమనించామన్నారు. పిల్లలు, పెద్దలు, వృద్ధులు, మహిళలు తమ ఆరోగ్య రక్షణ కోసం వాకింగ్ ,చిన్న చిన్న వ్యాయామాలు చేస్తూ తమ ఆరోగ్యమే మహాభాగ్యంగా చూసుకుంటున్నారని తెలిపారు. కానీ పాలకులు మారిన పార్కులో కనీస సౌకర్యాలు లేకపోవడం తమను బాధించిందన్నారు. వాకర్సు సైతం పార్కు సమస్యలను తమ పరిశీలనకు తెచ్చారని అన్నారు. మహిళలు ప్రధానంగా సరైన బాత్రూంలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు గుర్తించామన్నారు. దీంతో తాము ఐదు లక్షల హెచ్ఎండిఏ నిధులతో అత్యాధునిక బాత్రూములను అధికారుల సహకారంతో సకాలంలో నిర్మించడం ఆనందంగా ఉందన్నారు. ఈ బాత్రూమ్ లను వాకర్స్ తో కలిసి ప్రారంభించడం తమకు అత్యంత ఆనందంగా ఉందని పేర్కొన్నారు. త్వరలో పార్కులో జిహెచ్ఎంసి సహకారంతో మరిన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు భూషణ్ రావు సమస్య వెంటనే పరిష్కరించిన కార్పోరేటర్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సభ్యులు భరద్వాజ్, రాంరెడ్డి ,రవీందర్ ,వాసు, రాజు, సురేష్, పురుషోత్తం ,అభిషేక్ ,ప్రియా రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## లంగర్‌హౌజ్ బస్తీలో పర్యటించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ, మేజర్‌న్యూస్ః కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్ మోహి యుద్దీన్ శనివారం కార్వాన్ నియో జకవర్గం లోని పలు బస్తీల్లో పాద యాత్రచేసి, స్థానికులు ఏదుర్కొంటున్న స్థానిక సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు తాము ఏదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్,పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## యోగా ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ" యోగా ఉత్సవ్ మిథాని





హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి: 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని, మిశ్ర ధాతు నిగమ్ లిమిటెడ్ (మిథాని), రక్షణ మంత్రిత్వ శాఖ, ఆన్‌లైన్ ఆఫ్‌లైన్ ఫార్మాట్‌లను మిళితం చేస్తూ, జూన్ 18 నుండి 21, వరకు "యోగా ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ" అనే అంశంపై యోగా ఉత్సవ్‌ను నిర్వహించింది. మిథాని సిఎండీ డాక్టర్. సంజయ్ కుమార్ ఝా, శుక్రవారం, వెబ్ ఎక్స ద్వారా ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు, యోగా శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించడమే కాకుండా మానసిక ప్రశాంతతను పెంపొందిస్తుందని, రోజువారీ పనులకు నిరంతర శక్తినిఅందజేస్తుందని ఉద్ఘాటించారు. కంపెనీ పురోగతికి సానుకూలంగా దోహదపడే యోగాను జీవిత మార్గంగా స్వీకరించాలని ఉద్యోగులందరినీ ఆయన ప్రోత్సహించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ (ప్రొడక్షన్ అండ్ మార్కెటింగ్) ముత్తుకుమార్ తన శుభాకాంక్షలను తెలియజేశారు. నిశ్చల జీవన శైలిని శక్తివంతంగా మార్చడానికి, శారీరక ఆధ్యాత్మిక ఎదుగుదలను ప్రోత్సహించడానికి యోగాను సమర్థవంతమైన సాధనంగా హైలైట్ చేశారు.ఆరోగ్యకరమైన వర్క్‌ఫోర్స్ పెరిగిన ఉత్పాదకతతో నేరుగా సంబంధం కలిగి ఉంటుందని ఆయన నొక్కి చెప్పారు.జనరల్ మేనేజర్ (మానవ వనరులు) ఎ. రామకృష్ణారావు వ్యక్తిగత, కుటుంబ సంస్థాగత శ్రేయస్సు కోసం ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ప్రతి మిథాని ఉద్యోగి సంస్థ యొక్క కుటుంబానికి అంతర్భాగమని నొక్కి చెప్పారు, వారి సమగ్ర అభివృద్ధికి తోడ్పడటానికి యోగా డే వంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహించడానికి కంపెనీ నిబద్ధతను పునరుద్ఘాటించారు.అనూప్ కుమార్ మండల్, అదనపు జనరల్ మేనేజర్ (డౌన్‌స్ట్రీమ్-మెయింటెనెన్స్) మార్గదర్శకత్వంలో, మిథాని నాలుగు రోజుల పాటు "యోగా - స్వీయ సమాజం కోసం"అనే అంశంపై విస్తృతమైన ఆన్‌లైన్ ఆఫ్‌లైన్ యోగా సెషన్‌లను నిర్వహించింది. జూన్ 20,న హైదరాబాద్‌లోని రామకృష్ణ మఠానికి చెందిన ప్రఖ్యాత యోగా థెరపిస్ట్ ఎన్ వి. అనుపమ "మహిళా సాధికారత కోసం యోగా" అనే అంశంపై ఉపన్యాసంతో సహా ప్రత్యేక సెషన్‌లలో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. యోగా సమతుల్య పోషణ ద్వారా జీవనశైలిని స్వీకరించడానికి అనుపమ హాజరైన వారిని ప్రేరేపించారు. ఎంపీ రమేష్, డిజిఎం (ఇంఛార్జి-సెక్యూరిటీ, సిఓ ఈ), ఏ ఆర్ రష్మి (మేనేజర్ ఎచ్.ఆర్), పి. సునీల్ కుమార్ (డిప్యూటీ మేనేజర్ ఎచ్ ఆర్), పవన్ కుమార్ (డిప్యూటీ మేనేజర్ సిఓఈ), రాఘవేంద్ర (అసిస్టెంట్)ల అంకిత ప్రయత్నాల వల్ల ఈవెంట్ విజయవంతమైంది. పరిపాలన),అంతర్జాతీయ యోగా దినోత్సవం శాంతి పాథ్ జాతీయ గీతంతో ముగిసింది

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

-యోగాతోనే మానసిక, శారీరక దృఢత్వం -స్ఫూర్తి సేవా సమితి

అధ్యక్షులు కె. సంజయ్‌కుమార్



వ న స్థ లి పు ర ం, వే ుజ ర్ న్యూ స్ః అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని విఎన్ కరాటే అకాడమీ చైర్మన్ నరేందర్ ఆధ్వర్యంలో మన్నెగూడ ఎక్స్ రోడ్ జీఎంఆర్ గార్డెన్స్‌లో యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన రెండు వేలకుపైగా విధ్యార్థులు పాల్గొనగా యోగా గురువు నర్సింగ్ గోయల్ పర్యవేక్షణలో గంట సేపు విద్యార్థులచే యోగా ఆసనాలను వేయించి యోగా విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్ఫూర్తి సేవా సమితి అద్యక్షుడు కె. సంజయ్‌కుమార్ పాల్గొని ఆరోగ్యమే మహాభాగ్యం అని, మనిషి జీవితంలో ధనం ఎంత ఉన్నా ఆరోగ్యం బాగా లేకపోతే జీవితం దుర్భరమేనని అందుకోసం ఆరోగ్య పరిరక్షణ ఎంతో ముఖ్యం అన్నారు. ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి రోజు ఉదయం గంట సేపు యోగాలోని వివిధ ఆసనాలు, ధ్యానం చేయాలని, అప్పుడే మనలోని బద్ధకం, అలసత్వం పోయి శారీరకంగా, ధృఢంగా ఉంటామన్నారు. తద్వారా మనం నిర్దేశించుకున్న లక్ష్యాలను చేదించగలుగుతామని సంజయ్‌కుమార్ తెలిపారు. గత పది సంవత్సరాలుగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్న వి.ఎన్ కరాటే అకాడమీ చైర్మన్, గ్రాండ్ మాస్టర్ నరేందర్‌ను సంజయ్‌కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు మినేందర్, జగన్మోహన్‌రెడ్డి, సిఎన్‌రెడ్డి, సర్వేశ్వర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సిహెచ్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# క్రిమినల్ కేసు సాకుతో ప్రమోషన్‌ను అడ్డుకోవద్దు

- జిల్లా విద్యాధికారి ఆర్. రోహిణిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి
- ఎస్ జి టి టీచర్, వికలాంగుడు బుర శ్రీనివాస్ విజ్ఞప్తి



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : విద్యాశాఖలో తనకు దక్కాల్సిన స్కూల్ అసిస్టెంట్ పదోన్నతిని క్రిమినల్ కేసుతో ముడిపెట్టి అన్యాయం చేయొద్దని సెకండరీ గ్రేడ్ టీచర్ బూర శ్రీనివాస్ ఆవేదన చెందారు. దీనికి కారణమైన హైదరాబాదు జిల్లా విద్యాధికారి ఆర్ రోహిణి పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం హైదర్గూడా, ఎన్ఎస్–ఎస్ భవనంలో విలేకరులతో మాట్లాడారు. లాలాపేట గడి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్గా పని చేస్తున్నప్పుడు తనపై అకారణంగా పోస్కో కేసు నమోదయిందని తెలిపారు. దీనిని సాకుగా చూ పుతూ సీనియారిటీ ప్రకారం పి హెచ్ సి కోటాలో ఇంగ్లీష్ సబ్జెక్ట్ లో మొదటి స్థానం, బయోలాజికల్ సైన్స్ తెలుగులో నాలుగో స్థానంలో ఉన్న తనకు పదోన్నతి దక్కకుండా విద్యాశాఖ అధికారి అడ్డుకున్నారని తెలిపారు. క్రిమినల్ కేసులు ఉన్న.. పదోన్నతులకి అడ్డం కాదంటూ గతంలో కోర్టులు తీర్పు ఇచ్చిన విషయాన్ని విద్యాశాఖ పరిగణలోకి తీసుకోకపోవడం శోచనీయమన్నారు. నిబంధనలు, చట్ట ప్రకారం తనకు దక్కాల్సిన స్కూల్ అసిస్టెంట్ పదోన్నతి పై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ,స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ దేవసేన, ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం లు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కోర్టు తీర్పులు, చట్టాలను ఉల్లంఘిస్తూ తన పదోన్నతికి అడ్డుపడుతున్న జిల్లా విద్యాధికారి రోహిణి పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని బూర శ్రీనివాస్ వేడుకున్నారు.

# రైతు బాంధవుడుగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారు

- ప్రభుత్వ నిర్ణయంతో 46 వేల మంది రైతులకు లబ్ధి
- టెస్కాబ్ వైస్ చైర్మన్, రంగారెడ్డి డిసిసిబి చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య వెల్లడి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని టెస్కాబ్ వైస్ చైర్మన్, రంగారెడ్డి డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య తెలిపారు. ఈ నిర్ణయం చారిత్రాత్మకమని, సాహసోపేతమని చెప్పారు. ఈ నిర్ణయం ద్వారా మాట తప్పని, మడమ తిప్పని నాయకుడిగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచి పోతారని అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో సహకార బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన సుమారు 46 వేల మంది రైతులకు లబ్ది చేకూరుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని రైతుల సమస్యలను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తూ... అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ, తీవ్ర ఆర్థిక భారం పడుతున్నప్పటికీ లెక్క చేయకుండా ఒకేసారి రూ. 31 వేల కోట్ల రూపాయలు చెల్లించేందుకు పూనుకోవడం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించే అంశమని సంతోషం వ్యక్తం చేశారు. మాటల ప్రభుత్వంగా కాకుండా, చేతల ప్రభుత్వంగా మరోసారి స్పష్టమైందని తెలియచేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతుందన్నారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన అన్నీ హామీలను అమలు చేస్తూ... ప్రజా పాలన అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని కొనియాడారు.

## ‘శ్రీకారం’ కవిత్వం ఆవిష్కరణ, కళారత్న పురస్కారాలు ప్రదానం...



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : శ్రీసర్వజన సేవా ట్రస్టు పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో చీదరాల చెన్నయ్య రచించిన ‘ శ్రీకారం’ కవితాసంపుటి ఆవిష్కరణసభ జరిగింది. ఈ సందర్భంగా కవిసమ్మేళనం నిర్వహించారు. వివిధ రంగాల్లో ప్రతిభావంతులకు కళారత్న పురస్కారాలను ప్రదానం చేసారు.ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, పద్మశ్రీకొలకలూరి ఇనాక్, డా.ఎస్పీ భారతి,కోలేటి దామోదర్ గుప్తా, రాధాకుసుమ, దైవజ్ఞశర్మలు అతిథులుగా హాజరయ్యారు.శ్రీకారం కవిని అభినందించారు. కవులను ,సన్మాన గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు.కే.మురళీమోహన్ రాజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

# ఎనర్జీ మొబిలిటీ ‘గ్రేట్ ప్లేస్ టు వర్క్’ అవార్డును గెలుచుకున్న అమర రాజా



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఎనర్జీ %డ% మొబిలిటీ రంగంలో సమగ్ర సొల్యూషన్స్ ప్రొవైడర్ అయిన అమర రాజా ఎనర్జీ %డ% మొబిలిటీ లిమిటెడ్ , పని చేయడానికి ఉత్తమమైన కంపెనీగా సర్టిఫికేట్ పొందడం పట్ల ప్రతిష్టాత్మకమైన గుర్తింపు లభించిందని ప్రకటించడం ఆనందంగా ఉంది. 2024. ‘ది గ్రేట్ ప్లేస్ టు వర్క్’ ఇన్‌స్టిట్యూట్ నిర్వహించిన అధ్యయనం ప్రకారం, భారతదేశంలో పని చేయడానికి ప్రసిద్ధి చెందిన ఉత్తమ కంపెనీల జాబితాలో (2024) కంపెనీ 68 ఆకట్టుకునే ర్యాంకింగ్‌ను సాధించింది. కంపెనీ ఆటో, ఆటో కాంపోనెంట్స్ పరిశ్రమలో అత్యుత్తమ వర్క్‌ప్లేస్‌లో కూడా ఉంది. ‘గ్రేట్ ప్లేస్ టు వర్క్’ ఇన్‌స్టిట్యూట్ ప్రపంచవ్యాప్తంగా వర్క్‌ప్లేస్ కల్చర్‌పై అథారిటీగా గుర్తింపు పొందింది. ఈ విశిష్ట సంస్థ తమ ఉద్యోగులకు సానుకూల పని వాతావరణాన్ని అందించడంలో రాణిస్తున్న సంస్థలను గుర్తిస్తుంది. ప్రతి సంవత్సరం, అనేక కంపెనీలు వారి సమగ్ర అధ్యయనంలో పాల్గొంటాయి. ప్రతి వ్యక్తి వారి శ్రేయస్సును నిర్ధారిస్తూ, వారి పూర్తి సామర్థ్యాన్ని చేరుకోవడానికి శక్తినిచ్చే, శక్తినిచ్చే మరియు ప్రేరేపించే సంస్కృతిని అందించడానికి కంపెనీ ఎల్లప్పుడూ ప్రాధాన్యతనిస్తుంది. కంపెనీ అందుకున్న ధృవీకరణ మరియు ర్యాంకింగ్ ఉద్యోగులు నేర్చుకోవడానికి మరియు ఎదగడానికి అంతులేని అవకాశాలను సృష్టించేందుకు దాని తిరుగులేని నిబద్ధతకు నిదర్శనం.

## త్వరలో పాత్రికేయుల సేవలకు గుర్తింపుగా రామోజీరావు స్మారక అవార్డు

### తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలుగు పత్రిక రంగంలో చెరగని ముద్ర వేసుకున్న అక్షర యోధుడు రామోజీరావు పేరిట పాత్రికేయులకు రామోజీరావు స్మారక అవార్డులను ప్రదానం చేయనునన్నట్లు విజయనగరం తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు. నిఖిల కలిశెట్టి విద్య, వైద్య ఛారిటబుల్ ట్రస్టు తరఫున ఏటా జాతీయ స్థాయిలో ఈ అవార్డులను అందజేస్తామన్నారు. సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడారు. రామోజీరావు పాత్రికేయ రంగంలో విలువలు పెంపొందించేందుకు ఎంతగానో కృషి చేశారన్నారు. ఆయన భౌతికంగా లేకపోయినప్పటికీ.. రామోజీరావు ఆశయాలు మాత్రం ఎల్లప్పుడూ మనతోనే ఉంటాయన్నారు. రామోజీ జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఆయన గొప్పతనాన్ని దేశ వ్యాప్తంగా వ్యాప్తిచేయాలనే ఉద్దేశంతో అవార్డుల ప్రదానోత్సవానికి శ్రీకారం చుట్టామన్నారు. సీనియర్ పాత్రకేయులతో కమిటీ ఏర్పాటు చేసి ఆంగ్ల, హిందీ భాషలతో పాటు దేశవ్యాప్తంగా ప్రాంతీయ భాషల్లో పనిచేస్తున్న ప్రముఖ పాత్రికేయులను గుర్తించి అవార్డులను అందజేస్తామన్నారు. రామోజీ స్మారక అవార్డుకు ఎంపికైన వారికి రూ.20,000 నగదుతోపాటు మెంమెంటోను అందజేస్తామని తెలిపారు. ఏటా ఒక్కో రాష్ట్రంలో ఈ అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈనాడులో విలేకరిగా పనిచేయడంతో తనకు సమాజంలో మంచి గుర్తింపు లభించిందన్నారు. రామోజీరావు విగ్రహాన్ని త్వరలో విశాఖపట్నం, అమరావతిలో ఆవిష్కరించబోతున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో విగ్రహం ఏర్పాటు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశామన్నారు. కార్యక్రమంలో శ్రీకాకుళం భాజపా నాయకుడు సిరిపురపు తేజేశ్వరరావు, సురేశ్ చౌదరి, నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ‘మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి’ : బెల్లం మాధవి



ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్‌న్యూస్ : తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ ఉమెన్ వింగ్ ఛైర్మెన్ బెల్లం మాధవి సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ పై సీఎం దృష్టి పెట్టాలని, అభివృద్ధికి దోహదపడాలని కోరారు. మహిళా పారిశ్రామికవేత్తలకు తోడ్పాటు ఇవ్వాలని ఛైర్మెన్ బెల్లం మాధవి కోరారు.పారిశ్రామికాభివృద్ధికి బె ల్లం మాధవి పలు ప్రణాళికలను సీఎం తో ఈ సందర్భంగా చర్చించారు. తాను చేసిన, చేస్తున్న కృషిని ఆమె వివరించారు.

# 1340 కోట్ల విలువైన గుజరాత్ ఊర్జా వికాస్ నిగమ్ లిమిటెడ్

### యొక్క బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్ట్ కోసం జెన్సోల్ ఇంజనీరింగ్ లిమిటెడ్ విజయవంతమైన బిడ్డర్‌గా విజయం

GENSOL ENGINEERING LIMITED

సోమాజిగూడ/మేజర్ న్యూస్: సోలార్ పవర్ ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ మరియు కన్‌స్ట్రక్షన్ (ఇపిసి) సేవలు మరియు ఎలక్ట్రిక్ మొబిలిటీ సెక్టార్‌లో అగ్రగామిగా ఉన్న జెన్సోల్ ఇంజనీరింగ్ లిమిటెడ్ 250 మెగావాట్లు/500 మెగావాట్ల స్వతంత్ర బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (బిఇఎస్ఎస్) ప్రాజెక్ట్ కోసం విజయవంతమైన బిడ్డర్‌గా గుజరాత్ ఊర్జా వికాస్ నిగమ్ లిమిటెడ్ నిలిచిందనీ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ గుజరాత్ రాష్ట్రంలోని డిస్కమ్‌లకు పీక్ మరియు ఆఫ్–పీక్ అవర్స్‌లో “ఆన్–డిమాండ్” ప్రాతిపదికన విద్యుత్‌ను సరఫరా చేస్తుంది, తద్వారా సౌర గంటల కంటే పునరుత్పాదక శక్తి లభ్యతను పొడిగిస్తుంది, శక్తి నిల్వ కొనుగోలు బాధ్యతలను నెరవేర్చడం మరియు గ్రిడ్ స్థితిస్థాపకతను పెంచుతుంది. ప్రాజెక్ట్ 250 ఎం.హెచ్/500 ఎం.డబ్లూ.హెచ్ శక్తిని రోజుకు రెండు ఛార్జ్/డిశ్చార్జ్ సైకిళ్లకు అందిస్తుంది. గుజరాత్ ఊర్జా వికాస్ నిగమ్ లిమిటెడ్ యొక్క అభీష్టానుసారం అదే నిబంధనలు మరియు షరతులతో రెండవ విడత 250 ఎండబ్ల్యూ/500 ఎం.డబ్ల్యు.హెచ్ అందించే గ్రీన్‌షూ ఎంపిక ఉందిభారతదేశంలో %దీజూూ% యొక్క భవిష్యత్తు మరియు ఈ రంగం వృద్ధిని ప్రోత్సహించడంలో జెన్సోల్ యొక్క కీలక పాత్ర గురించి తన ఆశావాదాన్ని వ్యక్తం చేస్తూ, %+వఅంశీశ్రీ% ఇంజనీరింగ్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అన్మోల్ సింగ్ జగ్గీ మాట్లాడుతూ “ఇది సంస్థ కి గర్వించదగిన క్షణం అన్నారు. గుజరాత్ ఊర్జా వికాస్ నిగమ్ లిమిటెడ్ ప్రాజెక్ట్ కోసం ఈ మైలురాయి పునరుత్పాదక ఇంధన రంగంలో జెన్సోల్ నైపుణ్యం మరియు విశ్వసనీయతను హైలైట్ చేయడమే కాకుండా మా భవిష్యత్ ప్రయత్నాలకు స్పష్టమైన దిశను నిర్దేశిస్తుంది. ఇది వినూత్న మరియు స్థిరమైన పరిష్కారాల ద్వారా భారతదేశం యొక్క శక్తి పరివర్తన లక్ష్యాలకు మద్దతు ఇవ్వడానికి జెన్సోల్ యొక్క నిబద్ధతకు అనుగుణంగా ఉంటుంది.

## నిధుల సమీకరణను పరిశీలించేందుకు

## జి ఆర్ మ్ ఓవర్సీస్ లిమిటెడ్ బోర్డు జూన్ 21న సమావేశం కానుంది

సోమాజిగూడ/మేజర్ న్యూస్: జి ఆర్ మ్ ఓవర్సీస్ లిమిటెడ్ , ప్రముఖ కన్స్యూమర్ స్టేపుల్స్ ఆర్గనైజేషన్, ప్రమోటర్/ప్రమోటర్‌కు చెందిన వ్యక్తికి సెక్యూరిటీల ప్రిఫరె న్షియల్ ఇష్యూ ద్వారా నిధులను సమీకరించే ప్రతిపాదనను పరిశీలించడానికి మరియు ఆమోదించడానికి తన బోర్డు 21 జూన్ 2024న సమా వేశమవుతుందని ప్రకటించింది. గ్రూప్/ప్రమోటర్ కాని గ్రూప్ కేటగిరీ, కంపెనీ షేర్‌హోల్డర్‌ల ఆమోదం మరియు అవసరమైన విధంగా నియంత్రణ/చట్టబద్ధమైన ఆమోదాలకు లోబడి ఉంటుందనీ ఆ ప్రకటన లో పేర్కొంది. 4,500 ఎం.టి ప్రీమియం బాస్మతి బియ్యాన్ని సరఫరా చేయడానికి ఒమన్ సుల్తానేట్ ఆఫ్ అగ్రికల్చరల్, ఫిషరీస్ వెల్త్ %డ% వాటర్ రిసోర్సెస్ మంత్రిత్వ శాఖ నుండి తన మొదటి ఆర్డర్‌ను అందుకున్నట్లు కంపెనీ ఇంతకుముందు తెలియజేసింది, దీని విలువ 465 మిలియన్లు. ప్రభుత్వం ప్రాంతంలోని సంస్థలు జి.అర్.ఎం ఓవర్సీస్‌కు 7,00,000 ఎం.టిం బాస్మతి రైస్ యొక్క మొత్తం పరిమాణంతో గణనీయమైన లక్ష్య మార్కెట్‌ను తెరుస్తుంది.

గత ఆర్థిక సంవత్సరం లో నుండి జరిగిన మొత్తం ఎగుమతుల్లో ది78% సింహభాగం కలిగి ఉన్న బాస్మతి రైస్‌ను ఎం. ఈ .ఎన్. ఏ ప్రాంతం అతిపెద్ద దిగుమతిదారుగా కలిగి ఉందనీ సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# కింగ్ కోఠి జిల్లా సుపత్రిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : కింగ్ కోఠీ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని తెలంగాణ ప్రభుత్వము, ఆయుష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్ , ఆర్ ఎం ఓ డాక్టర్ సాధన, సీనియర్ ఆయుర్వేద డాక్టర్ శ్రీనివాసులు యోగా దినోత్సవంను ఉద్దేశించి మాట్లాడారు. యోగాతో ఆరోగ్యము పదిలమని అన్నారు. మానవ దినచర్యలో యోగాని ఒక భాగంగా చేర్చుకోవాలని పిలుపునిచ్చారు. యోగాసనాల సాధన తో శారీరక ,మానసిక ,ఆధ్యాత్మిక ఒత్తిడిలు దూరమవుతాయని తెలిపారు. తద్వారా రోగాలు రాకుండా జీవితకాల వ్యవధి పెరుగుతుందని వెల్లడించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలోని యోగ షెడ్లలో ఇతర వైద్యులు, స్టాఫ్ నర్సుతో కలిసి యోగాసనాలను ప్రదర్శించారు.

# డెంటల్ హాస్పిటల్‌ను ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజ నరసింహ

## - నగరంలో ఇది ఆరో హాస్పిటల్







హైదరాబాద్, మేజర్ న్యూస్: అత్యాధునిక డెంటల్ కేర్ కు ప్రసిద్ధి చెందిన డాక్టర్ గౌడ్స్ డెంటల్ హాస్పిటల్‌ను హైదరాబాద్‌లోని పుప్పాలగూడలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాధునిక డెంటల్ కేర్ హాస్పిటల్‌ను ప్రారంభించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ హాస్పిటల్ అంచెలంచెలుగా ఎదిగి ఈరోజు జంట నగరాలలో విస్తరించి ఉందన్నారు. 2013లో మాదాపూర్ బ్రాంచ్, 2014 లో ఇంకో బ్రాంచ్ ఓపెన్ చేశానని తెలిపారు. ఇప్పుడు ఈ బ్రాంచ్ అన్నారు. రోగులకు మంచి సర్వీసు అందజేస్తారని చెప్పారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మధు యాష్కీ గౌడ్ మాట్లాడుతూ ఈ కుటుంబం అంతా ఈ వృత్తిలోనే ఉందన్నారు. తెలంగాణాలో ఉన్న ప్రముఖులు అందరూ ఈ డెంటల్ క్లినిక్ కు వెళ్తుంటారన్నారు. గవర్నర్, ముఖ్యమంత్రులు ఈ హాస్పిటల్‌కు వస్తూ ఉంటారన్నారు. అందరికీ అందుబాటు ధరలతో ఈ క్లినిక్ ఉంటుందన్నారు. అత్యున్నత సాంకేతికతతో చికిత్స అందజేస్తున్నారని తెలిపారు. ఇతర జిల్లాల్లో కూడా నాణ్యమైన దంత సంరక్షణ క్లినికల్ ఏర్పాటు చేయాలన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ గౌడ్స్ డెంటల్ హాస్పిటల్ వ్యవస్థాపకుడు, సీఎండీ ఎమ్ఎస్ గౌడ్ మాట్లాడుతూ యాభై ఐదు సంవత్సరాల క్రితం డెంటల్ క్లినిక్ ఏర్పాటు చేసినప్పుడు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నానని చెప్పారు. అంతర్జాతీయ డెంటల్ కాన్ఫరెన్స్ లకు వెళ్లినప్పుడు అక్కడ చూసిన ఆధునిక టెక్నాలజీలను హాస్పిటల్కు తెచ్చేవాడినని తెలిపారు. కొత్త టెక్నాలజీ, కొత్త టెక్నిక్స్ ప్రవేశపెట్టానన్నారు. అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్నామని తెలిపారు. నగరంలో ఇది ఆరో హాస్పిటల్ అన్నారు. హైదరాబాద్‌లో డిజిటల్ డెంటల్ ప్రాక్టీస్‌లో ముందంజలో ఉందన్నారు. పేషెంట్ కేర్, డెంటల్ ట్రీట్‌మెంట్ కచ్చితత్వం కోసం ఏఐని ఉపయోగిస్తున్నామని తెలిపారు. కోటి, సికింద్రాబాద్, బంజారా హిల్స్, మాదాపూర్, గచ్చిబౌలిలో హాస్పిటల్స్ కలవన్నారు. ఈ హాస్పిటల్ ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా సమకాలీన, అధునాతన దంత సంరక్షణ అందిస్తుందన్నారు. అత్యంత అనుభవజ్ఞులైన దంత వైద్య నిపుణులు ఉన్నారన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ గౌడ్స్ డెంటల్ హాస్పిటల్ ఆర్థోడాంటిక్స్, డెంటో ఫేషియల్ ఆర్థోపెడిక్స్ సీఈవో డాక్టర్ స్నిగ్ధా గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ గౌడ్స్ డెంటల్ హాస్పిటల్1967 నుంచి దంత సంరక్షణలో అగ్రగామిగా ప్రసిద్ధి చెందిందన్నారు. దక్షిణ భారతదేశంలో దంత పరిశ్రమకు అద్భుతమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేసిన గొప్ప చరిత్రను కలిగి ఉందన్నారు. వివిధ అత్యాధునిక సాంకేతికతలను అమలు చేయడంతో 1967 నుంచి ఆవిష్కరణ పట్ల మా నిబద్ధత కనిపిస్తుందన్నారు. 1984లో కాస్మెటిక్ డెంటిస్ట్రీని ప్రవేశపెట్టడం, 1990లో డెంటల్ లేజర్‌లు, 1998లో ఇంప్లాంట్లు, 2015లో క్లియర్ అలైనెనర్‌లు ప్రవేశపెట్టమని తెలిపారు. దంత సంరక్షణలో కొత్త ప్రమాణాలను నెలకొల్పామని చెప్పారు. తెలుగు రాష్ట్రాలలో తరతరాలుగా చిరునవ్వులు చెందించడంలో ముందంజలో ఉన్నామన్నారు. దంత సంరక్షణలో అగ్రగామి డాక్టర్ ఎంఎస్ గౌడ్ అన్నారు.

డాక్టర్ గౌడ్స్ డెంటల్ హాస్పిటల్ విభిన్న దంత అవసరాలు తీర్చనుందన్నారు. ఐటెరో ఎలిమెంట్ 5డీ ప్లస్ స్కానర్‌లు, ట్రియోస్ 5 స్కానర్‌లు, 3డీ ప్రింటర్లు, సీఏడీ–సీఏఎం ఆధారిత ఆధునిక సాంకేతికతలను ఉపయోగించి కచ్చితమైన రోగ నిర్ధారణ చేయనుందని చెప్పారు. దంత సంరక్షణలో ఏఐ సాంకేతికతను సమగ్ర పరచడం, రోగి సౌలభ్యం, చికిత్స ఫలితాలు వంటి అధునాతన పద్ధతులను హాస్పిటల్ అమలు చేస్తుందన్నారు. ఈ ప్రాంతంలో నాణ్యతతో కూడిన దంత సంరక్షణ కోసం పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా అధునాతన దంత చికిత్సలను మరింత మందికి అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఈ విస్తరణకు కారణమని తెలిపారు. పుప్పాలగూడ క్లినిక్ అల్ట్రా ఆధునిక దంత సంరక్షణ అందించనుందన్నారు. అందమైన, ఆరోగ్యకరమైన చిరునవ్వుల కోసం రోగులకు స్నేహపూర్వక వాతావరణంలో అత్యుత్తమ సంరక్షణే లక్ష్యమన్నారు. డాక్టర్ గౌడ్స్ డెంటల్ హాస్పిటల్‌ను ఇతరుల నుంచి భిన్నంగా ఉంచేది ఏమిటంటే.. ఆవిష్కరణ, రోగి సంతృప్తి, దంత సంరక్షణలో శ్రేష్ఠత అన్నారు. నగరం అంతటా అనేక కేంద్రాలతో డాక్టర్ గౌడ్స్ డెంటల్ హాస్పిటల్ ప్రతి రోగి ప్రత్యేక అవసరాలను తీర్చే సమగ్ర దంత సేవలను అందిస్తుందని చెప్పారు.

ఈ సందర్భంగా డాక్టర్ గౌడ్స్ డెంటల్ హాస్పిటల్ చీఫ్ కాస్మెటిక్ డెంటల్ ఇంప్లాంటాలజిస్ట్, ఓరల్, మాక్సిల్లోఫేషియల్ ప్రోస్టోడాంటిస్ట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్ మాట్లాడుతూ డాక్టర్ గౌడ్స్ డెంటల్ హాస్పిటల్ హైదరాబాద్‌లో దంత సంరక్షణలో ముందంజలో ఉందన్నారు. నాణ్యమైన దంత సంరక్షణ అందించాలన్న దృఢ సంకల్పం, అంకితభావం, సాంకేతిక పురోగతితో ముందుకు వెళ్తుందన్నారు. అధునాతన దంత సంరక్షణను అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి కట్టుబడి ఉందన్నారు.

# లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్‌ల కేటాయింపు పై అధికారులతో సంప్రదిస్తాం : ఎమ్మెల్యే పద్మారావు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: హమాలీ బస్తీలో లబ్దిదారులకు ఇళ్ళ కేటాయింపు ప్రక్రియను త్వరగా పూర్తి చేసేలా ప్రభుత్వం పై వత్తిడి తెస్తామని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. హమాలి బస్తీ ఫేస్ వన్ నివాసులు శనివారం సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పద్మారావు గౌడ్‌తో సమావేశమయ్యారు. సుమారు 60 మంది లబ్దిదారులకు అప్పటి జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం. హౌసింగ్ స్కీంలో ఇళ్ళ కేటాయింపు జరిగినప్పటికీ, ఇళ్ళను వారికి అందించలేదు. ఈ ప్రక్రియలో జాప్యం పట్ల లబ్దిదారులు పద్మారావు గౌడ్‌ను కలిసి తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. వారికి తగిన న్యాయం చేస్తామని, ఇళ్ళ కేటాయింపు త్వరగా పూర్తి చేసేలా త్వరలో అధికారులతో సంప్రదిస్తామని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.



కలాభూమి..కళాభూమి మొదటి వార్షికోత్సవం సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో ఘనంగా జరిగింది.కథక్ కూచిపూడి భారత నాట్యాలు సమ్మోహనంగా సాగాయి. /ముషీరాబాద్ మేజర్ న్యూస్

# హైదరాబాద్ అంతర్జాతీయ ఆభరణాల ప్రదర్శన 2024- వీకే మనోజ్





డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్‌బీ హెచ్ ఐ జె ఎస్ – హైదరాబాద్ అంతర్జాతీయ ఆభరణాల ప్రదర్శన 2024 – హైదరాబాద్‌లో విజయవంతంగా ప్రారంభం – దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద %దీ2దీ% ఆభరణాల ప్రదర్శన 21, 22, 23 జూన్, 2024న శంషాబాద్‌లోని , జి ఎన్ ఆర్ ఎరీనాలో జరుగుతోంది. షో 2024 యునైటెడ్ ఎగ్జిబిషన్స్ ద్వారా నిర్వహించబడుతోంది. హెచ్ ఐ జె ఎస్ (హైదరాబాద్ ఇంటర్నేషనల్ జ్యువెలరీ షో 2024) బంగారం, వజ్రాలు, విలువైన మరియు విలువైన రత్నాలు మరియు వెండిలపై 15,00,000 డిజైన్‌లను భారతదేశంలోని ప్రముఖ మరియు ప్రఖ్యాత ఆభరణాల తయారీదారులు మరియు టోకు వ్యాపారులు 400 స్టాల్స్‌లో ప్రదర్శించారు. చ.అడుగులు. ప్రదర్శన ప్రాంతం. ఈ 3–రోజుల ఆభరణాల సోర్సింగ్ తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ నుండి మాత్రమే కాకుండా తమిళనాడు, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్, పశ్చిమ బెంగాల్ మరియు మరిన్నింటి నుండి 15,000 మంది వ్యాపార సందర్శకులను ఆకర్షిస్తుంది.

# డివిజన్‌లో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం

## జిహెచ్‌ఎంసి,జలమండలి అధికారులతో పర్యటించిన కార్పొరేటర్ ఉప్పలపాటి





మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీలో నెలకొన్న సమస్యలపై శనివారం స్థానిక కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ జిహెచ్‌ఎంసి అధికారులు పర్యటించారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఈఈ రాజు, జలమండలి డిజిఎం నాగప్రియ ,మేనేజర్ సునీత,ఏఈ దుర్గాప్రసాద్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ కాలనీలలో తలెత్తినటువంటి డ్రైనేజీ సమస్యను తక్షణమే పరిష్కరించాలని, అధికారులకు సూచించానని అన్నారు. నూతనంగా నిర్మాణం చేపట్టబోయే యుజిడి , సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను త్వరగా చేపట్టాలని నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని , నాణ్యత విషయంలో ప్రమాణాలు పాటించాలని అన్నారు.పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు కార్పొరేటర్ శ్రీకాంత్ సూచించారు. మియాపూర్ డివిజన్ అభివృద్ధికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీసహకారంతో శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్లు నవీన్, లింగయ్య, ఎస్ఆర్పి కనకరాజు, మహేష్, స్థానిక నాయకులు లక్ష్మణ్ గౌడ్ , కెఎస్ఎన్ రాజు, లావణ్య, వరలక్ష్మి, తిమ్మ రాజు,నరేష్ నాయక్, వెంకటేష్ గౌడ్ దుర్గేష్, జూపల్లి శంకర్, హైటెక్స్ రాజు, ఎం రాజేష్, శ్రీశైలం, రవి ,అశోక్, జ్యోతి, లక్ష్మి, మహేష్,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# వైఈఏ యాప్‌ను విడుదల చేసిన యంగ్ ఎంటర్‌ప్రెన్యూర్ అసోసియేషన్




హైదరాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్‌లోని యువ పారిశ్రామికవేత్తలకు సాధికారత కల్పించటంతో పాటుగా తగిన మద్దతు అందించటం కోసం రూపొందించిన విప్లవాత్మక మొబైల్ అప్లికేషన్ వైఈఏ యాప్‌ను యంగ్ ఎంటర్‌ప్రెన్యూర్ అసోసియేషన్ (వైఈఏ ) ప్రారంభించింది . ఈరోజు జరిగిన ఒక భారీ వేడుకలో గౌరవనీయమైన ముఖ్య అతిథి, ఓయో వ్యవస్థాపకుడు %ఽ% గ్రూప్ సీఈఓ అయిన రితేష్ అగర్వాల్ అధికారికంగా వైఈఏ యాప్‌ని ప్రారంభించారు. చక్కటి కార్యక్రమంతో వచ్చిన వైఈఏ హైదరాబాద్‌ను ఎందరికో స్ఫూర్తిని నింపిన దూరదృష్టి గల పారిశ్రామికవేత్త శ్రీ అగర్వాల్ అభినందించారు. వ్యవస్థాపకతను ప్రోత్సహించడంలో సాంకేతిక ఆవిష్కరణల పాత్రను కూడా ఆయన నొక్కి చెప్పారు. వైఈఏ యాప్ యువ పారిశ్రామికవేత్తల అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన విభిన్న అంశాలతో కూడిన సమగ్ర సూట్‌ను అందిస్తుంది, ఇది తోటి వ్యవస్థాపకులు, సలహాదారులు, పెట్టుబడిదారులు మరియు పరిశ్రమ నిపుణులతో నెట్‌వర్కింగ్ అవకాశాలను కలిగి ఉంటుంది. కథనాలు, వీడియోలు మరియు ఇ-పుస్తకాల యొక్క విస్తృతమైన నిఘంటువు ను వినియోగించుకునే అవకాశంను అందిస్తుంది. వ్యవస్థాపకత, వ్యాపార నిర్వహణ మరియు పరిశ్రమ పోకడలపై వ్యక్తిగతీకరించిన మార్గదర్శకత్వం మరియు మద్దతు కోసం అనుభవజ్ఞులైన మెంటార్‌లతో వినియోగదారులను కనెక్ట్ చేస్తుంది, అత్యాధునిక యాప్ ఔత్సాహిక వ్యాపార నాయకులు కనెక్ట్ అవ్వడానికి, సహకరించడానికి మరియు అభివృద్ధి చెందడానికి ఒక డైనమిక్ ఎకోసిస్టమ్‌ను రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా వైఈఏ ప్రెసిడెంట్ , శివప్రా క్రేన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి ఆశిష్ కపూర్ మాట్లాడుతూ, "హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న యువ పారిశ్రామికవేత్తలకు తోడ్పడటానికి ఉద్దేశించిన విప్లవాత్మక ఉపకరణం వైఈఏ యాప్‌ను ప్రారంభించడం పట్ల మేము చాలా సంతోషిస్తున్నాము. నిరంతర మద్దతుతో మరియు ఆవిష్కరణలను పెంపొందించడం ద్వారా వ్యవస్థాపక సంఘాన్ని శక్తివంతం చేయడమే వైఈఏ హైదరాబాద్ వద్ద మా లక్ష్యం. దాని విస్తృతమైన వనరులతో కూడిన లైబ్రరీ, నెట్‌వర్కింగ్ అవకాశాలు మరియు అనుభవజ్ఞులైన వ్యాపారవేత్తల నుండి మార్గదర్శకత్వంతో, వైఈఏ యాప్ ఔత్సాహిక వ్యాపార యజమానులు మరియు విజయానికి అవసరమైన సాధనాల మధ్య జ్ఞాన అంతరాన్ని మూసివేయడంలో సహాయపడుతుంది. ఈ చారిత్రాత్మక సందర్భంలో రితేష్ అగర్వాల్ పాల్గొనడంతోపాటు ఔత్సాహిక వ్యాపార యజమానులకు అందించిన ప్రోత్సాహం మరియు మద్దతు కోసం మేము అభినందిస్తున్నాము. హైదరాబాద్‌లో ఆవిష్కరణలు మరియు వ్యవస్థాపకతను పెంపొందించడం లో మా నిబద్ధతకు ఈ యాప్ నిదర్శనం" అని అన్నారు.

# కేంద్రం మంత్రి కిషన్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఓబీసీ నేత కేశబోయిన శ్రీధర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నగర కార్యాలయానికి విచ్చేసిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డికి బిజెపి సెంట్రల్ ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ ఘనస్వాగతం పలికారు. పూల బోకేను అందజేసి శాలువతో సత్కరించి తన అభిమానాన్ని చాటుకున్నారు . సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులుగా ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని కొనియాడారు. రెండవసారి మంత్రిగా నగర కార్యాలయానికి రావడం తమ అందరికీ గర్వకారణం అన్నారు. 2029 లో కిషన్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. తన నాయకత్వంలో రాష్ట్రంలో 8 ఎంపీ సీట్లు బిజెపి గెలుచుకోవడం గొప్ప చరిత్రగా నిలిచిపోతుందని కొనియాడారు కేంద్ర మంత్రిగా గొప్ప పేరు ప్రఖ్యాతలు సాధించాలని కేశబోయిన శ్రీధర్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు..

## నాట్య మయూరి నాట్య మయూరి జాతీయ అవార్డు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : కళా రాధకులు ఇండియన్ డైమాండ్ జాతీయ పురస్కారాల ప్రధానం త్యాగరాయ గానసభలో జరిగింది. మ్యూజిక్ డాన్స్ గురువు అపర్ణ అతిధిగా హాజరయారు. నృత్యం చేసిన బాలలను అవార్డు గ్రహీటలను అభినందించారు. అవర్ణకు ఇపురస్కారాలను సంస్థ ప్రధానం చేసింది. అమృతవర్షిణి పరిమళ సంస్థలు ఈ కార్య క్రమాన్ని నిర్వహించాయి.

# ఘనంగా జయశంకర్ సార్ వర్ధంతి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సభ రామ్ నగర్ చౌరస్తాలో ఘనంగా జరిగింది. తెలంగాణ జన సమితి ముషీరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎం నరసయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాంనగర్ చౌరస్తాలోని అమరవీరుల స్తూపం వద్ద జయశంకర్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ తెలంగాణ భావజాలాన్ని విశ్వవ్యాప్తం చేసిన ఘనత జయశంకర్ కె దక్కిందని కొనియాడారు. జయశంకర్ సార్ ఆశయాలను తెలంగాణ సమాజానికి మరింత చేరువ చేసేందుకు తెలంగాణ జన సమితి పనిచేస్తుందని అన్నారు. రాష్ట్ర అవతరణ అనంతరం తెలంగాణ అభివృద్ధి కోసం పాటుపడాలని జయశంకర్ సార్ చూపిన బాటలో తెలంగాణ సమాజం పనిచేయాలని నరసయ్య కోరారు. జయశంకర్ సార్ కు నివాళులు అర్పించిన వారిలో తెలంగాణ జన సమితి నగర ఉపాధ్యక్షుడు జయపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్,ఆడిట్ డివిజన్ అధ్యక్షుడు కాకునూరి సుధాకర్ ,రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు పులిపాటి సుధాకర్, గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు జి రవీందర్ యాదవ్, నగర కోశాధికారి సురేష్ నాయకులు పవన్, నర్సింగ్ ముదిరాజ్, కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగ దినోత్సవము జరుపుకున్న మెడికవర్ ఉమన్ చైల్డ్ హాస్పిటల్స్,

హైదరాబాద్ ,మేజర్ న్యూస్ : అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రజలలో ఎంతో ప్రాముఖ్యత ఉంది. యోగా వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించేందుకు ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. యోగా అనేక శారీరక మానసిక ప్రయోజనాలను కలిగి ఉంది. ఇది భారతదేశంలో ప్రారంభమైన పాత పద్ధతి. ఈ యోగాభ్యాసంలో శ్వాస, భంగిమలు ధ్యానం లేదా ధ్యాన యోగం వంటి మానసిక వ్యాయామాలు వంటి అనేక శారీరక వ్యాయామాలు ఉంటాయి. ఇది జీవితంలో సమతుల్యతను తెస్తుంది. ఒకరు ఆధ్యాత్మికంగా ఎదగవచ్చు శరీరాన్ని కొత్తగా పునరుజ్జీవింపజేస్తుంది. ఒత్తిడి,ఆందోళన,నిరాశ, భయం అనేక ఇతర ఆరోగ్య రుగ్మతలను తగ్గించడంలో యోగా సహాయపడుతుంది. మనిషిగా,మన శరీరం మనస్సు ఆరోగ్యంగా ఫిట్‌గా ఉండటమే మన ప్రాథమిక లక్ష్యం. మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులు మానసికంగా చాలా బలంగా ఉంటారు వారికి బలమైన సంకల్ప శక్తి కూడా ఉంటుంది. వారు సానుకూలంగా ఉంటారు చుట్టూ సానుకూలతను వ్యాప్తి చేస్తారు. జీవితంలో కూడా క్లారిటీ వస్తుంది. అనంతరం పీడియాట్రిషన్ డాక్టర్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ,యోగాను వెలకట్టలేని అమూల్యమైన పురాతన భారతీయ సంప్ర దాయం గా పేర్కొన్నారు.ఇది శరీరం, మనస్సునుఒక్కటిగా చేసి ఆలోచనలను, చర్యలను నియంత్రిస్తుంది. వ్యక్తిలో నిగ్ర హాన్ని పెంచి మనిషి, ప్రకృతి మధ్య సామ రస్యాన్ని పెంపొందిస్తుందన్నారు. ఆరోగ్యం, శ్రేయస్సుకు సంపూర్ణ విధానం యోగా. ఇది ఓ వ్యాయామం కాదు, కానీ వ్యక్తిలోని ఐక్యతా భావాన్ని ఆవిష్కరిస్తుందని అన్నారు. యోగాను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవడం వల్ల దీర్ఘకాలంలో అనేక ప్రయోజనాలు లభిస్తాయి. ఊబకాయాన్ని అరికట్టడంలో యోగా అద్భుతంగా పనికొస్తుందని, గుండె జబ్బులు, కాలేయ సమస్యల నియంత్రణ కూడా యోగాతో సాధ్యమేనని పరిశోధనలు వెల్లడిస్తున్నాయని అన్నారు. డయాబెటిస్‌తో బాధపడేవారు రోజూ యోగా చేయడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయి లను అదుపులో పెట్టుకోవచ్చు. యోగా రోగ నిరోధక శక్తిని పెంచుతుందని అన్నారు. యోగా వల్ల కలిగే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ప్రయోజనాల గురించి చైతన్యం కలిగించడమే అంతర్జాతీయ యోగా దినోత్సవం ముఖ్య ఉద్దేశం. యోగా శారీరక ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అదే సమయంలో మానసిక ప్రయోజనాలను కూడా అందిస్తుంది. మనస్సులో ఒత్తిడి లేకుండా చేస్తుంది. రోజంతా చురుకుగా ఉంచుతుంది అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మెడికవర్ ఉమన్, చైల్డ్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ నిర్మల రెడ్డి ఇతర వైద్య సిబ్బంధి పాల్గొన్నారు.



# వృద్ధాప్యం ఇబ్బందులపై నవల...



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : అల్లూరి గౌరీలక్ష్మి రచించిన 'మలిసంజ కెంజాయ'నవల ఆవిష్కరణసభ రవీంద్రభారతిలో నిర్వహించారు. రచయిత్రి డా.సి.భవాని, రచయిత సయ్యద్‌సలీం, హైమా భార్గవ్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సరస్వతి కరవది, నండూరి సుందరానాగమణి,చెంగల్వల కామేశ్వరి, వాసా మీనాక్షి, జ్యోతి వలభోజు లు కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. వృద్ధుల సమస్యలపై రచయిత్రి ఈ నవల రాసారు. పురుషులకు కలిగే ఆదరణ, మహిళలకు రావడంలేదని, వంటరి వృద్ధ మహిళల పరిస్థితి మరింత దారుణమని రచయిత్రి పేర్కొన్నారు. 2యేళ్ళు ఆన్‌లైన్ మ్యాగ్జైన్ లో వచ్చిన ఈ నవలకు వచ్చిన ఆదరణకు స్పందించి పుస్తకంగా తీసుకువచ్చిన్నట్లు రచయిత్రి తెలిపారు.

## 'కవిత'కు మంచి జరగాలని సత్యనారాయణ వ్రతం : రాంప్రతాప్ రాయ్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : 'కవిత' అన్ని సమస్యల నుండి బైటికి రావాలని,మంచి జరగాలని కోరుతూ ,బెయిల్ రావాలని కోరుతూ శ్రీకృష్ణమందిరం ట్రస్టు ఆధ్వర్యంలో నడిచే అయ్యప్ప మందిరంలో సత్యనారాయణ వ్రతం చేయించారు సమజాసేవకుడు రాంప్రతాప్‌రాయ్ శ్రీవాత్సవ్‌కాయస్థ.ప్రతి పౌర్ణమకి మాజీ సీఎం కేసీఆర్ కు శుభాలు కలగాలని గత 10యేళ్ళుగా పూజలు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. కేసీఆర్,కవిత, యశ్వంత్‌సిన్హా-లపై ఈసారి పూజలు, యజ్ఞం, సత్యనారాయణ వ్రతం చేయించి తన అభిమానాన్ని చాటుకున్నారు రాంప్రతాప్ రాయ్‌శ్రీవాత్సవ్. ఈమేరకు ముషీరాబాద్‌లో తన కార్యాలయంలో ఆయన ఈ వివరాలను తెలిపారు.

# 'నాట్యమయూరి' రాగరంజని...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ః పరిమళ ఫౌండేషన్, అమృతవర్షిణి సేవాసంస్థ ఈవెంట్‌ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 'నృత్యకళారాధన యువజన ఉత్సవాలు-2024' త్యాగరాయగానసభలో ఘనంగా నిర్వహించారు.శ్రీయువభారతి సాహిత్యసాంస్కృతిక కళాసమితి సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.'నాట్యమయూరి' జాతీయ పురస్కారాలు 2024-ప్రదానం చేసారు. 'కళారాధకులు'ఇండియన్ డైమండ్ జాతీయ పురస్కారం ప్రదానం చేసారు. రాగాఫైన్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ నృత్యగురువు 'రాగరంజని' ఈ నాట్యమయూరి, కళారాధకులు డైమండ్ జాతీయ పురస్కారాలు అందుకున్నారు.తనకు ఇది 87వ పురస్కారమని రాగరంజని తెలిపారు.తన నాట్యప్రతిభను, గాన ప్రతిభను,సేవా ఆశావాదాన్ని చూసి పురస్కారాన్నిఅందించిన శ్రీ అమృతవర్షిణి అకాడమీకి రాగరంజని కృతజ్ఞతలు తెలిపారు.



సీతాఫలమండి, మేజర్ న్యూస్: కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసి భగవత్ గీతను ఇచ్చిన అడ్వకేట్ సురేంధర్ (ఆర్‌ఎస్‌ఎస్).